




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

శుక్రవారం 31 అక్టోబర్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8




## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ
- నవంబర్ 24వ తేదీన జస్టిస్ సూర్యకాంత్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు.
- జస్టిస్ సూర్యకాంత్‌ను నియమించాలంటూ కేంద్ర న్యాయశాఖకు జస్టిస్ బీఆర్ గవాయ్ సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే

3



## చమురు కొనుగోళ్లకు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నాం

- రష్యన్ కంపెనీలపై అమెరికా ఆంక్షల నేపథ్యంలో భారత్ వ్యాఖ్య
- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై భారత్ ఇంకా చర్చలు జరుపుతోంది
- తక్కువ ధరకు చమురుకొనే బదులు ఇదే రేట్లకు ఇతర దేశాల నుంచి కొనుగోలు చేయగల అవకాశాలను పరిశీలిస్తోన్న భారత్

# తుపాను బాధితులను ఆదుకుంటాం



- నేడు వరంగల్, హుస్నాబాద్‌లలో సీఎం రేవంత్ ఏరియల్ సర్వే
- కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్‌లో కీలక నిర్ణయాలు
- తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్
- కేంద్ర నుంచి వరదసాయం పొందే అంశాలపై అధికారులతో సీఎం చర్చ
- కీలక ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి
- రిపోర్ట్ ఇవ్వని అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలి
- నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**హైదరాబాద్**

తెలంగాణలో మొంథా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల్లో కురిసిన వర్షాలు, జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్లు సీఎంకు వివరించారు. దెబ్బతిన్న పంటలు, రహదారులకు సంబంధించిన ప్రాథమిక వివరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పొందే వరదసాయం అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. పంటల కొనుగోళ్లపై జిల్లాల అధికారులతో చర్చించిన సీఎం ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ కేంద్రాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట ధాన్యాన్ని దగ్గరలోని ఫంక్షన్‌హాల్స్‌కు తరలించాలని ఆదేశించారు. పౌరసరఫరాల విభాగం ఎప్పటికప్పుడు కలెక్టర్లకు తగిన సూచనలు చేయాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని నియమించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం నుంచి 24 గంటలకోసారి కలెక్టర్‌కు రిపోర్టు చేరాలని సూచించారు. ధాన్యం కొనుగోలుపై రిపోర్ట్ ఇవ్వని అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వరదలకు దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడూ పరిశీలిస్తుండాలని, చెరువులు, వాగులు, కల్వర్టుల వద్ద ప్రజలను ముందుగానే అలర్ట్ చేయాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో - మిగతా2లో



### దేశ విపత్తు నిర్వహణ వ్యవస్థకు వెన్నెముక

## ఎన్‌డిఆర్‌ఎఫ్!

- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్
- కొత్త రకాల విపత్తులను ఎదుర్కొనడానికి ఎన్డీఆర్ఎఫ్ సిద్ధమైంది
- మీ త్యాగాలు దేశం ఎన్నటికీ మరువ వద్దు
- మీ ధైర్యం, అంకితభావం రాబోయే తరాలకు స్ఫూర్తి
- ఈ ఒక్క ఏడాదిలోనే 1600 మంది ప్రాణాలను కాపాడారు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

6



## ఓరుగల్లు కన్నీరు

- చెరువులను తలపించిన కాలనీలు
- ఇళ్లలోకి నీరు చేరడంతో బిక్కుబిక్కుమంటూ గడిపిన ప్రజలు
- పడవల సాయంతో కాపాడిన డీఆర్ఎఫ్ బృందాలు
- లోతట్టు ప్రాంతాల్లో మంత్రి, ఎంపీ, కలెక్టర్‌ల పర్యటన
- చెరువులు, నాలాల ఆక్రమణలతోనే ఏటా ఈ పరిస్థితి
- వర్షాలకు పలు జిల్లాల్లో ఆరుగురు మృతి.. పలువురు గల్లంతు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో నేడు సీఎం ఏరియల్ సర్వే

**హైదరాబాద్**

మొంథా తుపాను దెబ్బకు వరంగల్ నగరం కన్నీరు పెడుతోంది. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్టుగా బుధవారం ఉదయం 8.30 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు కురిసిన కుంభవృష్టితో వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లోని 141 కాలనీలు వరద నీటిలో చిక్కుకున్నాయి. గురువారం కూడా కాలనీలు, రహదారులపై మోకాలిలోతు నీళ్లు నిలిచి ఉండటంతో - మిగతా2లో

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌దే విజయం

- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలు నిర్లక్ష్యానికి గురయ్యారు
- 20 నెలల కాంగ్రెస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పేదలకు 40 వేల తెల్ల రేషన్ కార్డుల ఇచ్చాం
- దేశచరిత్రలో మొట్టమొదటిసారిగా నిరుపేదలందరికీ నాణ్యమైన సన్నబియ్యం ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్



**యూసుఫగూడ**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెసదే విజయం అని, అన్ని సర్వేలు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని యూసుఫగూడ, కృష్ణానగర్‌లలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా - మిగతా2లో



## తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు

- నేటి మధ్యాహ్నం 12.15 నిమిషాలకు కొత్తమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్న అజారుద్దీన్
- రాజ్ భవన్‌లో కేబినెట్ మంత్రి ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు పూర్తి
- రాజ్ భవన్ దర్బార్ హాల్‌ను ప్రోటోకాల్ అధికారులు పరిశీలన

2



## సామ్రాట్ 'బిగ్ మ్యాన్' అవుతారు

- ఎన్నికల్లో సామ్రాట్‌కు ఓటు వేసి గెలిపించాలి
- రానున్న రోజుల్లో ఆయన్ను ప్రధాని మోదీ "బిగ్ మ్యాన్, వెరీ బిగ్ మ్యాన్" చేస్తారు
- కేంద్ర మంత్రి అమిత్ షా

3

## ఆర్జేడీ-కాంగ్రెస్ @ 5-కే సర్కార్



- "ఆర్జేడీ-కాంగ్రెస్ పాలనను ఐదు పదాల్లో చెప్పొచ్చు
- కట్టా (నాటు తుపాకీ), క్రూరతా (క్రూరత్వం), కటుత (దురుద్దేశం), కుశాసన (సుపరిపాలన లేకపోవడం),కరప్షన్ (అవినీతి)
- ఆయుధం ఉన్నచోట క్రూరత్వం ఉంటుంది. ఆటవిక రాజ్యం వస్తుంది
- ఆర్జేడీ అధికారంలో ఉన్న సమయంలో షోరూంలో నుంచి వాహనాలను దోచుకెళ్లారు
- ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిన ఛఠ్ పూజను కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీలు అవమానించాయి

3లో

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి ,

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సతీమణి వర్షా యాదవ్..

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 30** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని పలు బూత్ లలో పశుసంవర్ధక,క్రీడలు, యువజన శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహారి గారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సతీమణి వర్షా యాదవ్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.d.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ,మట్టా దయానంద్, కోనేరు చిన్ని,ఖమ్మం జిల్లా డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిరెడ్డి నాగార్జున రెడ్డి, వెంగళరావు నగర్ డివిజన్ ప్రెసిడెంట్ చిలకల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్




నాయకులు సోమ పటేల్, మనోజ్, వినయ్, భారత్ కార్యకర్తలు పాల్గొన్నారు డబ్బు

## వరద ఉధృతికి కొట్టుకుపోయిన 80 గొర్రెలు మృతి

చంద్రమౌళినీ ప్రభుత్వం ఆదుకోవాలన్న గ్రామస్తులు



**నర్మెట్ట (అక్షర రేఖ) అక్టోబర్:30** నర్మెట్ట మండల కేంద్రంలోని వెల్దండ గ్రామానికి చెందిన గొర్రెల కాపరి పంతెంగి చంద్రమౌళి బుధవారం సాయంత్రం సమయంలో గొర్రెలను ఇంటికి కొట్టుకొని వస్తున్నారు. మొంథా తుఫాన్ కారణంగా గ్రామంలో గంటెమ్మ చెరువు మత్తడిపై భారీగా వరద ప్రవాహం పెరగడంతో గల్లంతైన 80 గొర్రెలు మృతి చెందాయి. వెల్దండ గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గంటెమ్మ చెరువు మత్తడి వద్ద దాటుతుండగా వరద ఉధృతికి గల్లంతు గొర్రెలు మృత్యువాత పడ్డాయి అని తెలిపారు. ప్రభుత్వం బాధితుడు చంద్రమౌళి ఆదుకోవాలని గ్రామస్తులు తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భిక్షాటన
ఫీజు బకాయిల విడుదలపై ప్రభుత్వం నిర్లక్ష్యం సిగ్గుచేటు
ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం




**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) పెద్దపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా విమర్శించింది. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలంటూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గురువారం విద్యార్థులు భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ... ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది విద్యార్థుల చదువులు దెబ్బతింటున్నాయి. ప్రైవేట్ కళాశాలలు ఫీజు బకాయిలు ఇవ్వకపోవడంతో తరచుగా కళాశాలలు మూతపడుతున్నాయి. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. మూడు విద్యా సంవత్సరాలుగా రూ. 8,500 కోట్ల ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం కనీసం ఇప్పటికే మంజూరు చేసిన టోకెన్లను అయినా విడుదల చేయాలి. కానీ సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్నప్పటికీ చలనం కనపడడం లేదు. గతంలో డిగ్రీ కళాశాలలు ఫీజు బకాయిల కారణంగా సెమిస్టర్ పరీక్షలను బహిష్కరించగా, ప్రభుత్వం హామీ ఇచ్చి పరీక్షలు నిర్వహించాయి. కానీ ఇప్పటికీ ఫీజు విడుదల కాలేదు. ఫలితంగా డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు సర్టిఫికెట్లు పొందేందుకు డబ్బులు కట్టి తీసుకోవాల్సి వస్తోంది అన్నారు. ఇప్పుడిప్పుడే ఇంజినీరింగ్ కళాశాలల్లో తరగతులు ప్రారంభమయ్యాయి. కానీ ప్రభుత్వం స్పందించకపోతే నవంబర్ 3 నుండి కళాశాలలు నిరవధిక బంద్ చేయాలని యాజమాన్యాలు నిర్ణయించాయి. దీంతో విద్యార్థుల చదువులు తీవ్రంగా ప్రభావితం అవుతాయి. ప్రభుత్వం తక్షణమే కళాశాలల యాజమాన్యాలతో చర్చించి పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, ఏఐఎస్ఎఫ్ విద్యార్థులను ఐక్యం చేసి మిలిటెంట్ ఉద్యమాలు చేపడుతుంది అని రేణుకుంట్ల ప్రీతం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి ఆజాద్, జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్, గుండేటి తరుణ్, లచ్చేటి అభి, నస్పూరి వర్షిత్, ధరణి అరుణ్, వేముర్ల వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో గంజాయి పట్టివేత

**మణుగూరు అక్టోబర్ 30 (అక్షర రేఖ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధి** జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చైతన్య( డ్రగ్స్ పై యుద్ధం ) కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో చైతన్య రావడంతో ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు మణుగూరు గాంధీ బొమ్మ సెంటర్లో గల చల్ల శ్రీనివాస్ నరసయ్య ఇంట్లో గంజాయి ఉందని సమాచారం ఇవ్వగా ఉన్నత అధికారులకు తెలియజేసి గవర్నమెంట్ పంచుల సమక్షంలో డీఎస్పీ ఉత్తర్వుల మేరకు చల్లా శ్రీనివాస్ ఇంటిని సోదా చేయగా ఇంట్లో 3.500 కేజీల గంజాయి దొరకటం జరిగింది అతన్ని విచారించగా తన అన్న కొడుకు అయినటువంటి చల్ల సతీష్ తన స్నేహితుడు రేపాకుల సాగర్ కలిసి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలంటే గంజాయి అమ్మితే వస్తాయని చెప్పి వారిద్దరూ సీలేరు నుండి గంజాయి తీసుకువచ్చి అమ్ముతుంటారు అని చల్లా శ్రీనివాస్ కూడా అమ్ము కోవచ్చు అనే ఉద్దేశంతో ఇంట్లో నిల్వ ఉంచగా ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు నిన్నటి రోజు అనగా 29/10/2025 న సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో చల్ల శ్రీను ఇంట్లో గల 3.500 కేజీ ల గంజాయి స్వాధీన పరుచుకొని శ్రీనివాస్ పై మరియు సీలేరు నుండి గంజాయి తీసుకు వస్తున్నటువంటి చల్లా సతీష్ మరియు రేపాకుల సాగర్ పై కేసు నమోదు చేయటం జరిగినది చల్లా శ్రీనివాసను ఈరోజు రిమాండ్ పంపించడం జరుగుతుంది అంతకుముందు చల్లా సతీష్






మరియు సాగర్ ల ను ములుగు జిల్లా పోలీసులు అరెస్టు చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమం లో ఎస్సై లు మరియు సిబ్బంది పాల్గొనారు.

# స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థుల గళం మోయినాబాద్‌లో ఎస్ఎఫ్ఐ బంద్ ఉద్రిక్తత,

పోలీసులు రంగప్రవేశం

(అక్షర రేఖ) మోయినాబాద్ అక్టోబర్ 30 : ఈ రోజు కె.జి. రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మరియు పరిసర ఇంజినీరింగ్ కళాశాలలలో ఎస్ఎఫ్ఐ (స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో ఆకస్మిక బంద్ జరిగింది. ఉదయం సమయంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరగతుల్లోకి వెళ్లి విద్యార్థులను బయటకు పంపడంతో విద్యార్థుల్లో ఒక్కసారిగా భయాందోళన నెలకొంది. ఈ పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు కళాశాలకు చేరుకున్నారు. పోలీసులు పరిస్థితిని శాంతపరచే ప్రయత్నం చేసినప్పటికీ, సిబ్బంది తక్కువగా ఉండడంతో కొంత ఉద్రిక్తత చోటుచేసుకుంది. తరువాత విద్యార్థులు శాంతించగా, ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఈ బంద్‌కు కారణంగా విద్యార్థుల స్కాలర్‌షిప్ సమస్యలే ప్రధానమని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ప్రభుత్వం ఆలస్యంగా విడుదల చేస్తున్న స్కాలర్‌షిప్‌ల కారణంగా పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు కొనసాగించడం కష్టమవుతోందని వారు పేర్కొన్నారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాటం చేయడం తమ నైతిక బాధ్యతగా భావిస్తున్నామని ఎస్ఎఫ్ఐ నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల





చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలనీ, పేద విద్యార్థులు చదువు మానేయకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఈ బంద్ ద్వారా విద్యార్థుల నిజమైన సమస్యలను వెలుగులోకి తెచ్చిందని పలువురు విద్యార్థులు అభినందించారు.

# రైతులకు అండగా ఉండండి

ధాన్యం కొనుగోలు లో ప్రత్యేక శ్రద్ధ
ధాన్యం కొనుగోలు కై స్పెషల్ డ్రైవ్
జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా/ అక్షర రేఖ) అక్టోబర్:30:** జిల్లా ప్రతినిధి రాస మల్ల మల్లేష్ ప్రతి సీజన్లో ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని.... నిన్న కురిసిన భారీ వర్షం నేపథ్యంలో రైతులకి ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు ధాన్యం కొనుగోలు పైన అదనపు కలెక్టర్ రెవిన్యూ, ఆర్డీ ఓ లు, మార్కెటింగ్, డి ఆర్ డి ఓ, వ్యవసాయ, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, తదితర శాఖల కు చెందిన గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ చేసి పలు ఆదేశాలు జారీ చేసారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంట నష్టం కాకుండా... అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి...ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తేమ శాతం చూసి కొనుగోలు చేయాలనీ.... వర్షం వల్ల పూర్తిగా తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్ లకు తరలించాలన్నారు నవంబర్ మొదటి వారం లో ఇంకా ఎక్కువ దాన్యం వచ్చే అవకాశం ఉంటుందని... ఈలోగా కేంద్రాలలో ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో... వేగవంతం గా జరగాలన్నారు ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో.... అధికారులు కూడా అంతే శ్రద్ధగా...బాధ్యతగా విధులు నిర్వహించాలని ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిపిఓ, స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ పర్యవేక్షణ చేయాలని... ప్రతి కేంద్రంలో మూమెంట్ రిజిస్టర్ పక్కాగా నిర్వహణ జరిగేలా చూడాలన్నారు అలాగే ప్రతి కేంద్రంలో ఫ్లెక్సీ పైన రాష్ట్ర, జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్లు తప్పక ప్రదర్శించాలన్నారు ట్రాక్ షీట్ అప్డేషన్ ఎప్పటికప్పుడు జరగాలని...... ప్రతి కేంద్రంలో కనీస మౌలిక వసతులు ఉండాలన్నారు జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన అన్ని ధాన్యం కేంద్రాలలో... కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని... ప్రాపర్ గా అన్ని ప్రక్రియల నిర్వహణ సరిగ్గా ఉండాలని... నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు

## ఆపదలో ఆపద్బాంధవుడు పేదింటి ఆడబిడ్డ వివాహానికి 20.000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన మాజీ సర్పంచ్ రాజు నాయక్



**అక్షర్ రేఖ ప్రతినిధి యాచారం అక్టోబర్ 30 .10 .2025** యాచారం మండలంలో నంది వనపర్తి గ్రామానికి చెందిన అవనీల దానమ్మ ముత్యాలు దంపతుల రెండవ కుమార్తె వివాహానికి గ్రామ మాజీ సర్పంచ్ రాజు నాయక్ 20.000/-రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేద ఆడబిడ్డలకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు గ్రామంలో ని పేదలకు ఏ ఆపద వచ్చినా సాయం చేయడంలో ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం పగిళ్ల శ్రీనివాస్ కొండాపురం జంగయ్య పాల్గొన్న

## వరి చేలను ముంచెత్తిన మొంథా తుఫాను.. పంట చేతికొచ్చే దశలో వర్షార్పణం



**తరిగొప్పుల (అక్షర రేఖ)అక్టోబర్:30** మొంథా తుఫానుతో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో పక్షం రోజుల్లో చేతికొచ్చే దశలో ఉన్న వరి పంట నీట మునిగింది. దీంతో ఎకరాకు 20వేలకుపైగా పెట్టుబడి పెట్టి పంట ఇంటికొచ్చే తరుణంలో మాయదారి తుఫానుతో వరి పంట మునిగి రైతులు బోరున విలపిస్తున్నారు. దీంతోపాటు బలంగా వీచిన గాలులతో అక్కడక్కడ చెట్లు నేలకొరిగాయి. మండల కేంద్రానికి చెందిన కొన్నే తిరుపతి 2 ఎకరాలు వరి పంట పూర్తిగా నీట మునిగిపోవడంతో రైతు పెట్టుబడి నష్టపోయారు. మరో 15 రోజుల్లో వరి కోత కొచ్చే పరిస్థితి..ఈ లోగా తుఫాను ప్రభావంతో మంగళవారం అర్ధరాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి వరి పంట నీట మునిగింది. మునుగుతున్న పంటను రైతులు రక్షించుకోలేని పరిస్థితుల్లో నిస్తేజంగా చూడడం తప్ప ఏమి చేయలేకపోయారు. తెల్లవారి మునిగిన పంటను చూసి బోరును వినిపిస్తున్నారు. ఎకరాకు 20వేలకుపైగా పెట్టుబడి పెట్టి ఎరువులు వేసి పురుగు మందులు పిచికారి కొట్టి రక్షించుకున్న పంట నీట మునగడంతో నెత్తి నోరు బాదుకుంటున్నారు. పలు గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## రైతులు అధైర్య పడొద్దు

క్షేత్ర స్థాయి లో అన్ని శాఖల అధికారులు అప్రమత్తం గా ఉండాలి
జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా/ అక్షర రేఖ) అక్టోబర్:30** జిల్లా ప్రతినిధి రాస మల్ల మల్లేష్ అకాల వర్షాల నేపథ్యంలో... అన్ని శాఖల అధికారులు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని...ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని.. జిల్లాలో ఎలాంటి నష్టాలు వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు రఘునాథ్ పల్లి ఎన్ హెచ్ రోడ్ ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం పరిశీలించి...నీటి వరద నివారణకు తీసుకోవాలిసిన చర్యలను అధికారులకు తెలిపారు అనంతరం నిడి గొండ గ్రామం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి....రైతులు అధైర్య పడవద్దని తెలిపారు తేమ వచ్చిన ధాన్యాన్ని వెంటనే నిర్వాహకులు కొనుగోలు చేయాలనీ.... వాతావరణ దృష్ట్యా....రైతులు కూడా తేమ శాతం వచ్చాక నే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలాన్నారు కొద్దిగా తడిసిన ధాన్యం అరబెట్టుకునేందుకు టార్పాలిన్ లను ఇచ్చి రైతులకు సహకరించాలన్నారు ఈ కార్యక్రమం లో డీసీపీ రాజా మహేంద్ర నాయక్, ఆర్డీవో, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి కుటుంబ ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్యమైన పోషకాహారం అత్యంత అవసరం



**రాయికల్ మండలం, అక్టోబర్30 అక్షర రేఖ న్యూస్** రాయికల్ పట్టణంలోని ఇటిక్యాల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జయ న్యూట్రిషన్ సెంటర్ ను మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ు "ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్యమైన పోషకాహారం అత్యంత అవసరం. చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు మరియు యువతకు సరైన ఆహారపు అలవాట్లు పెంపొందించడంలో న్యూట్రిషన్ సెంటర్‌లు కీలక పాత్ర పోషిస్తాయి" అని, న్యూట్రిషన్ సెంటర్ ద్వారా ప్రజల్లో పోషకాహారంపై అవగాహన పెంచేందుకు నిర్వాహకులు కృషి చేయాలని సూచించారు. అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం తగిన వ్యాయామం, నీటి వినియోగం, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం అవసరమన్నారు. న్యూట్రిషన్ సెంటర్ నిర్వాహకురాలు తీగుళ్ల జయసుధ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాభివృద్ధి లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూట్రిషన్ ప్రతినిధులు మీనారావు ,నరేష్,అతిథి బాలె శేఖర్, నిఖిల్,రామ్ రెడ్డి, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
పునరావాస కేంద్రాలలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు
మున్నేరు వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ
మరిన్ని ముందస్తు చర్యలు చేపట్టాలి
అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు
కలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్
కాల్వొడ్డు వద్ద మున్నేరు వరద ప్రవాహాన్ని
పరిశీలించి, నయాబజార్ స్కూల్ లోని
పునరావాస కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ -30** మొంథా తుపాన్ ప్రభావం వలన ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొంథా తుపానుతో ఎగువ జిల్లాలో మున్నేరు పరీవాహకంలో భారీ వర్షాలు కురవడంతో మూడవ ప్రమాద హెచ్చరికతో 25 అడుగుల మేరకు ఖమ్మం కాల్వొడ్డు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు ప్రవాహాన్ని గురువారం, నగర మేయర్ పునకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మున్నేరు ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయించి, ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించి ధంసలాపురం పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, నయాబజార్ కళాశాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయించి, పలు కాలనీల ప్రజలను పునరావాస కేంద్రాలకు వాహనాల్లో తరలించినట్లు తెలిపారు. నెమ్మదిగా పెరుగుతున్న మున్నేరు నీటిమట్టం ప్రవాహాన్ని అధికారులు పర్యవేక్షిస్తూ సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజల సహాయక చర్యలలో భాగంగా నయాబజార్ స్కూల్, నయాబజార్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజలకు కల్పించిన వసతులు, భోజనం నాణ్యత, హెల్త్ క్యాంప్ ను పరిశీలించారు. స్థానికంగా ఉన్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడి సమకూర్చిన సౌకర్యాల పై ఆరాతీసారు. చిన్న పిల్లలు, వృద్దులు, మహిళలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొంథా తుపాన్ భారీ వర్షాలతో ఎగువ ప్రాంతంలో నుండి ఉధృతంగా వచ్చే వరదతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 25 అడుగుల మేర ప్రవహిస్తోందని, అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే



స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలి ఆదేశించారు. వరద పెరిగినందున మున్నేరు నది, బ్రిడ్జిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, ఖమ్మం అర్డీవో నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలి

సీఎం రేవంత్ రెడ్డి
తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు
తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
ప్రాణ నష్టం సంభవించకుండా చర్యలు
24ఇ7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి
మొంథా తుఫాన్ సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్- 30** మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారి ఇంచార్జిగా పెట్టాలని, ధాన్యం కొనుగోలు చేయడం, అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవడం, ధాన్యం తరలింపు, అవసరమైతే స్థానికంగా ధాన్యం స్టోర్ చేయడం వంటి పనులు చేపట్టాలని అన్నారు. ప్రతి రోజు ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి కలెక్టర్ కు క్షేత్రస్థాయి పరిస్థితులపై రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రతి కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ధాన్యం కొనుగోలు ప్రభుత్వానికి చాలా కీలకమని, జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి క్షేత్ర స్థాయిలో పని చేయాలని అన్నారు. మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న రోడ్ల వద్ద వాహనాల రాకపోకలు నిలిపి వేయాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు, వంతెనలపై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు పడటం వల్ల తీవ్రంగా నష్టం జరిగిందని అన్నారు. పంట కోతల సమయంలో ఇలాంటి తుఫాన్ రావడం దురదృష్టకరమని, రైతులకు మొంథా తుఫాన్ తీవ్ర ఆవేదన కలిగించిందని సీఎం తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు చేయాలని, ప్రతి అధికారి క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ పని చేయాలని అన్నారు. వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. తుఫాన్ వల్ల ప్రాణ నష్టం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని అన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ క్రింద అవసరమైతే ఫంక్షన్ హాల్ లను వినియోగిస్తూ పంటలను స్టోర్ చేయాలని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అవసరమైన జిల్లాలకు తరలించాలని అన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో కలెక్టరేట్ లలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం, ఆహారం, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. లిడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా విద్యుత్ సమస్యలు రాకుండా అవసరమైన చర్యలు డిస్కం అధికారులు తీసుకోవాలని, తుఫాన్ కారణంగా దెబ్బతిన్న 33/11 కేవి సబ్ స్టేషన్, 33 కేవి, 11 కేవి లైన్లను ఇప్పటికే 75 శాతం వరకు మరమ్మత్తు చేసి సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో కలెక్టర్లు అందుబాటులో ఉన్న నిధులు వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అసిస్టెంట్ ఇంజనీర్ నుంచి చీఫ్ ఇంజనీర్ వరకు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అధికంగా అందుబాటులో పెట్టాలని అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ వల్ల అంచనాల కంటే రెట్టింపు వర్షాలు పడ్డాయని, రైతులు తీవ్రంగా నష్ట పోయారని అన్నారు. వెంటనే క్షేత్రస్థాయిలో వెళ్ళి పంట నష్టం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. తడిసిన ధాన్యం ఈ రోజే వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ లో లెవల్ కల్వర్ట్ దగ్గర పోలీసు భద్రత ఏర్పాటు చేసి ప్రయాణాలు అడ్డుకోవాలని అన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని




అన్నారు. లిదేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రజల ప్రాణాల రక్షణ కోసం జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుందని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని, వరదలో చిక్కుకున్న వారికి డ్రోన్ ద్వారా ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేశామని అన్నారు. లిప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. మరో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తుఫాన్ కారణంగా వచ్చిన భారీ ఆస్తి నష్టం నేపథ్యంలో ప్రజలకు అండగా నిలిచేలా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ సంబంధించి దెబ్బతిన్న రోడ్లు యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక మరమ్మత్తులు చేసి వాహనాల రాకపోకలను వీలైనంత మేరకు పునః ప్రారంభించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దెబ్బతిన్న కాల్వలు, తెగిపోయిన చెరువులు, మీడియం ప్రాజెక్టుల నష్టం అంచనాలను తయారు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరం పరిధిలో మున్నేరు నది ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో 90 కుటుంబాల పరిధిలో 227 సభ్యులను పునరావాస కేంద్రాలకు తరలించి అవసరమైన ఆహారం, పారిశుధ్యం, వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ ఆస్తి నష్టం, ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. తుపాన్ వల్ల 24 రోడ్లపై నీటి ప్రవాహం రావడం వల్ల రాకపోకలు నిలిపి వేసామని అన్నారు. జిల్లాలో ఉన్న చెరువులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్ఓ పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, సిపిఓ శ్రీనివాస్, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు


ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి
రంగారెడ్డి గారికి మంత్రి పదవి ఇవ్వాలి

**యాచారం అక్షర రేఖ ప్రతినిధి అక్టోబర్ .30 .2025** ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ కమ్యూనిటీ పారామెడికల్ వైద్యుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు. దళిత చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉక్కు ల అశోక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఇచ్చి అభివృద్ధికి దూదం చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని. అలాగే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కోరారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన ఏకైక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అయినప్పటికీ ఇప్పటివరకు రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి లభించలేదు. ఇతర జిల్లాలో ఇద్దరూ. ముగ్గురు. మంత్రులు ఉన్నా సందర్భాల్లో. తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ లాంటి రంగారెడ్డి జిల్లాకు ఒక మంత్రి కూడా లేకపోవడం జిల్లా ప్రజల్లో తీవ్ర నిరాశ కి దారితీస్తుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న. రంగారెడ్డి జిల్లా అభివృద్ధి నోచుకోలేక ఉంటుందని ఆ పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలందరూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మంత్రి పదవి ఇస్తే రంగారెడ్డి జిల్లా మరింత అభివృద్ధి మల్రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వడం ద్వారా జిల్లా అభివృద్ధి కి భూతం లభిస్తుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బలమైన అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం ఉంచుకోవడానికి మంత్రి పదవి అవసరమని జిల్లా నియోజకవర్గం



కార్యకర్తలు అందరూ కూడా ఇదే రకంగా చెప్పుకుంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా నుండి గెలిచిన ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యే అజారుద్దీన్ గారికి మంత్రి పదవి ఇస్తున్నారు కదా ఆయన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓడిపోయిన ఇప్పుడు ఎమ్మెల్సీగా నియమించారు. ఇంకా ప్రమాణస్వీకారం చేయకముందే మంత్రి పదవి ఇవ్వబడింది. మరి రంగారెడ్డి జిల్లా నుండి గెలిచిన ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యే అయిన మల్రెడ్డి రంగారెడ్డి గారికి ఎందుకు ఇవ్వడం లేదు అని ఉక్కుల అశోక్ ప్రశ్నించారు మల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతంచేస్తాం. మల్రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వకుంటే ఆమరణ దీక్షకు సిద్ధమవుతామని ఈ ప్రాంత కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరు సిద్ధమవుతున్నారని అశోక్ చెప్పుకొచ్చారు. జిల్లా అభివృద్ధి కార్యకర్తల ఉత్సవం మరియు కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని వెంటనే రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన ముఖ్యమంత్రి మరియు టీపీసీసీ అధ్యక్షులను కోరినారు

## శబరిమలకు రెండవసారి మహాపాదయాత్తకు బయలుదేరిన మామిడిపెల్లి లక్ష్మణ్



**రాయికల్ మండలం, అక్టోబర్ 30 అక్షర రేఖ న్యూస్** రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మామిడిపెల్లి లక్ష్మణ్ ఏడవ సారి శ్రీ అయ్యప్ప స్వామి మాల ధారణ చేసి, ఐదుసార్లు పెద్ద పాదం, గత సంవత్సరం మహా పాదయాత్ర చేశాడు. గురువారం ఏడవసారి మాలధారణ చేసి అభినవ శబరిమల రాయికల్ అయ్యప్ప గుడి నుండి మహా పాదయాత్రకు బయలుదేరాడు. గత సంవత్సరం, ఈ సంవత్సరం మహా పాదయాత్ర చేయడం అనేది ఎంతో అదృష్టం ఉంటేనే ఈ విధంగా భగవంతున్ని సేవించుకునే మహద్భాగ్యం కలిగిందని మామిడిపెల్లి లక్ష్మణ్ అన్నాడు. అయోధ్య లో భవ్యమైన శ్రీ రామ మందిరం నిర్మాణంకై చేపట్టిన మొదటిసారి రెండోసారి కరసేవ కర సేవ చేసే భాగ్యాన్ని దేవుడు ప్రసాదించాడని అన్నాడు. భక్తితో మానసిక పరివర్తన, స్థైర్యం లభిస్తుందని అన్నాడు. రెండోసారి శబరిమలకు మహా పాదయాత్రకు బయలుదేరిన మామిడిపెల్లి లక్ష్మణను పలువురు అభినందించారు.

## గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానకు ఆరుగాలం పంట ఆగమాయరో దేవుడా



**యాచారం అక్షర రేఖ ప్రతినిధి అక్టోబర్ .30 .2025** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో మొండి గౌరెల్లి లోని పకీరోని చెరువు కు వరద రావడంతో దాదాపు 30 మంది రైతులు వరి చేను కోతకు వచ్చిన సమయంలోనే నీట మునుగటంతో రైతులు కన్నీరు మున్నిరవుతున్నారు తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుచున్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మేకల యాదగిరిరెడ్డి మాజీ బిజెపి మండల అధ్యక్షులు టి రవీందర్. మాదం బుచ్చయ్య. మేకల మసూదన్ రెడ్డి. గుండాల వెంకటేష్. ఈగల దశరథ. మొగిలి జంగారెడ్డి మేకల శివ సింగం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఈరోజు పోలీస్ సంస్కరణ

(అక్టోబర్ 21) దినం సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజవర్గంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలోడీసీపీ సునీత రెడ్డి గారు మరియు ఇబ్రహీంపట్నం ఏసిపి రాజుగారు



**యాచారం అక్షర్ రేఖ ప్రతినిధి అక్టోబర్ 30. 2025** మే గా రక్తదాన శిబిరంలో పోలీసు వారు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి గారు మరియు బ్రాండ్ పట్నం ఎసిపి రాజుగారు ఇబ్రహీంపట్నం యాచారం. ఆదిభట్ల. మంచాల్. గ్రీన్ ఫార్మా మాడుగుల పోలీస్ స్టేషన్లో పరిధిలోని సిఐలు ఎస్ఐలు యువకులు విద్యార్థులు వివిధ సంఘాల నేతలు పాల్గొనడం జరిగింది. యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ నందీశ్వర్ రెడ్డి. మధు గారి ఆధ్వర్యంలో ఈగ నవీన్ రెడ్డి. వంగ. సంజీవరెడ్డి రక్తదాన శిబిరంలో పాల్గొనడం జరిగింది

## ఆత్మగౌరవాన్ని వదులుకోము అవమానాన్ని సహించము

ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని
ఖండించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు



**అక్షరరేఖ,పెద్దపల్లి, అక్టోబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** పెద్దపల్లి జిల్లాలో గురువారం మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ గుండ్ల రాకేష్ మాదిగ ఆధ్వర్యంలో విద్యార్థులతో సన్నా సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆకలినైనా భరిస్తాం కానీ ఆత్మగౌరవాన్ని వదులుకోము... అవమానాన్ని సహించము అని స్పష్టం చేశారు. భారత దేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్‌పై జరిగిన పాశవిక దాడిని తీవ్రంగా ఖండిస్తూ, దళితులపై జరుగుతున్న అన్యాయాలపై దేశవ్యాప్తంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ గుండ్ల రాకేష్ మాదిగ మాట్లాడుతూ... నవంబర్ 1న హైదరాబాద్‌లో జరగబోయే ఆత్మగౌరవ ర్యాలీలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని దళితుల గౌరవాన్ని ప్రపంచానికి చాటాలని కోరారు. ఏపూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని ప్రపంచం మొత్తం ఖండించాలి, నిందితుడికి కఠిన శిక్ష పడే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నూరి ధర్మేందర్ మాదిగ, కాసిపేట రాజయ్య, దశరథం, కొండల రాజేందర్, ఎల్లస్వామి, ప్రసన్న, హర్షిత్, సౌమ్య, ఈశ్వర్, మల్లికార్జున్, సాయి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం యాత్రకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు



**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** కార్తీక మాసం సందర్భంగా గోదావరిఖని, పెద్దపల్లి మరియు కరీంనగర్ పట్టణ భక్తుల కోసం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేయబడిందని గోదావరిఖని డిపో మేనేజర్ ఎం నాగభూషణం ప్రకటించారు. ఈ బస్సు నవంబర్ 6వ తేదీ రాత్రి 8 గంటలకు గోదావరిఖని నుండి శ్రీశైలం వైపు బయలుదేరుతుంది. యాత్రలో భాగంగా నవంబర్ 7వ తేదీ మొత్తం రోజంతా శ్రీశైలం ప్రాంతంలోని పుణ్యక్షేత్రాలైన శ్రీ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగం, శ్రీ భ్రమరాంబికా దేవి శక్తిపీఠం, పాలధార, పంచదార, శిఖరం, పాతాళగంగ మొదలైన పవిత్ర స్థలాల సంపూర్ణ దర్శనం చేయించబడుతుంది. అదే రోజు (నవంబర్ 7 సాయంత్రం) శ్రీశైలం నుండి తిరిగి బయలుదేరి, నవంబర్ 8వ తేదీ ఉదయం గోదావరిఖనికి చేరుకుంటుంది. చార్జీలు గోదావరిఖని నుండి రూ.2200 పెద్దపల్లి నుండి రూ.2100 కరీంనగర్ నుండి రూ.2000 భక్తులు ఈ పవిత్ర యాత్రా సదవకాశాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలని డిపో మేనేజర్ ఎం నాగభూషణం కోరారు.

# అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**రొంపికుంట పంచాయతీ కార్యదర్శి విధుల నుంచి తొలగింపు**
**కలెక్టర్ కోయ శ్రీహర్ష**




**అక్షర రేఖ పెద్దపల్లి, అక్టోబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు సంబంధించి ఎటువంటి అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. బుధవారం కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామం జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఎం.తిరుపతి ని విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. వారిది సొసైటీ అవుట్సోర్సింగ్ విధానం ద్వారా కమాన్ పూర్ మండలంలో రొంపికుంట గ్రామానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న ఎం.తిరుపతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ చేసిన కలెక్టర్ అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో వెంటనే సంబంధిత ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సేవలను టెర్మినేట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుందని ఎటువంటి అక్రమాలకు పాల్పడిన అత్యంత కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలి గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో పంచాయతీ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నవంబర్ 3 నుంచి నవంబర్ 11 వరకు పెద్దపెల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని గ్రామాలలో ప్లాస్టిక్ ఎక్కడ ఉండడానికి వీలు లేదని, చిన్న కవర్ కూడా ఉండ వద్దని ఆ రీతిలో పారిశుధ్య పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ఎవరు బయట చెత్త వేయడానికి వీలులేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపీఓలు, అధికారులు పాల్గొన్నారు.

## నవంబరు ఒకటవ తేదీన దళితుల ఆత్మగౌరవ ర్యాలీకి వేలాది మంది తరలిరావాలని

**ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్**



**రాయికల్ మండలం, అక్టోబర్30 అక్షర రేఖ న్యూస్** ఈ భారతదేశవ్యాప్తంగా గల్లి నుండి ఢిల్లీ వరకు సాధారణ దళితుడి నుండి చీఫ్ జస్టిస్ గవాయ్ వరకు దళితులు అనే కారణంతో రోజుకు దాడి, రోజుకో హత్యాచారం, రోజుకో హత్య మన దళితులపై జరుగుతూనే ఉన్నాయి ఒక్క చీఫ్ జస్టిస్ పైననే దాడి చేశారు అంటే సాధారణ దళితుల పరిస్థితి ఏంటి ? దళితులు ఏ ఉన్నత స్థానాల్లో ఉన్న అవమానాలు జరుగుతూనే ఉన్నాయి చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడిని నిరసిస్తూ జాతీయస్థాయిలో దళితుల కోసం ఆత్మగౌరవ ర్యాలీని పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి నేతృత్వంలో నవంబర్ 1వ తేదీన హైదరాబాద్ లో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది... కావున %వీూూ మీూూ% మరియు అనుబంధ సంఘాల నాయకులు దళిత సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని యావత్ భారతదేశం మన వైపు చూసేవిధంగా మనమందరం బాధ్యత తీసుకుంధాం రాయికల్ మండలం లోని 32 గ్రామాల నుండి ప్రజలు ఎక్కువ సంఖ్యలో దళితుల ఆత్మ గౌరవ ర్యాలీకి వేలాది మంది గా తరలి రావాలని ఎమ్మార్పీఎస్ రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్ పిలుపు ను ఇచ్చారు

## సింగరేణి ఏరియా హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ

**చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్**






**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** సింగరేణి ఏరియా హాస్పిటల్ రామగుండంలో వైద్య సేవల నాణ్యతను పరిశీలించేందుకు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ (కొత్తగూడెం) గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్లోని సీటీ స్కాన్, ఎక్స్రే, బ్లడ్ బ్యాంక్, ల్యాబ్, కేత్ ల్యాబ్, వివిధ వార్డులను ఆయన పరిశీలించారు. ఇటీవల దీపావళి రోజున గర్భిణీ స్త్రీ ప్రియాంక గర్భస్థ శిశువు గర్భంలోనే మృతి చెందిన ఘటనపై విచారణ జరిపి, డాక్టర్లు, స్టాఫ్ నర్సులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి, డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. హాస్పిటల్ క్యాంటీన్, కిచెన్ ప్రాంతాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. పేషెంట్లకు ఆరోగ్యకరమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని క్యాంటీన్ ఇన్చార్జ్లకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో డాక్టర్లు రోజుకు 1500 మంది ఔట్పేషెంట్లు రావడం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను వివరించారు. దీనిపై స్పందించిన డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ, హాస్పిటల్లో అదనంగా డాక్టర్లను నియమించి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడబడుతుంది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. అంబికా అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ ప్రసన్నకుమార్, డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ రమేష్, డాక్టర్ విక్రమ్, డాక్టర్ బి. శ్రీనివాస్, డాక్టర్ ఇందిరా, డాక్టర్ స్రవంతి, డాక్టర్ సబిత, మ్యాట్రన్ నిర్మల కుమారి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జీదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తనిఖీ అనంతరం స్టాఫ్ నర్సులు తమ సమస్యలను, హాస్పిటల్లో ఉన్న లోపాలను డాక్టర్ రాజ్ కుమార్ గారికి వివరించారు.

## జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమం..



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 30(అక్షర రేఖా న్యూస్):** జాతీయ ఐక్యత దినోత్సవం (అక్టోబర్ 31) సందర్భంగా, సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి 150వ జయంతి పురస్కరించుకొని, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో యువత, ప్రజలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారు పిలుపునిచ్చారు. సమయం: 31.10.2025, ఉదయం 07:00 గంటలకు మార్గం: బోధన్ చౌరస్తా నుండి రాందాస్ చౌరస్తా వరకు

## ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజుల వేడుకలు

**కార్మిక వర్గ ఐక్యతతో పోరాటాలను బలపరచాలని**
**ఏఐటీయూసీ రామగుండం నగర కమిటీ పిలుపు**





**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** భారతదేశ కార్మిక వర్గ పోరాటాలకు ప్రతినిధ్యం వహిస్తూ ఏర్పడిన దేశంలోనే మొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ (ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) 1920 అక్టోబర్ 31న స్థాపించబడింది. 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం నియోజకవర్గంలోని సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ఏఐటీయూసీ రామగుండం నగర కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. స్వతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్, బాల గంగాధర్ తిలక్, జవహర్లాల్ నెహ్రూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, వి.వి.గిరి లతో పాటు కమ్యూనిస్టు కార్మిక నాయకులు ఎస్.ఏ.డాంగే, ఇంద్రజిత్ గుప్తా, పార్వతి కృష్ణన్, ఏ.బి.బర్ధన్, మగ్దూం మొయినుద్దీన్, రాజ్ బహుదూర్ గౌర్, కే.ఎల్.మహేంద్ర వంటి ప్రముఖులు ఏఐటీయూసీకి నాయకత్వం వహించారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్రం ఇవ్వాలని తీర్మానం చేసిన తొలి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని నాయకులు గుర్తు చేశారు. స్వాతంత్రానికి ముందు, తరువాత కూడా కార్మిక హక్కుల సాధన కోసం ఎన్నో పోరాటాలు జరిపి ట్రేడ్ యూనియన్ చట్టం, పారిశ్రామిక సంబంధాల చట్టం, కనీస వేతన చట్టం, బోనస్, గ్రాట్యుటీ, ఈఎస్ఐ, పీఎఫ్, బీడీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి 44 కార్మిక చట్టాలను సాధించడంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై విమర్శలు ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బీజేపీ మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని ఏఐటీయూసీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. పెద్ద నోట్ల రద్దు, రెండు కోట్ల ఉద్యోగాల కల్పన, రైతు ఆదాయం రెట్టింపు, ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు వంటి హామీలు మోసపూరితంగా మారాయని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ, అంబానీ, ఆదానీలకు వేల కోట్లు బహుమతిగా ఇస్తూ కార్మిక వర్గంపై యుద్ధం చేస్తున్నారని అన్నారు. 100 సంవత్సరాలుగా పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేసి, వాటిని వ్యాపారవేత్తలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మిక హక్కులను హరించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కనీస వేతనాల బోర్డు సిఫారసు చేసిన ఐదు జీవోలను అమలు చేయకపోవడం, 18 సంవత్సరాలుగా షెడ్యూల్డ్ పరిశ్రమలలో కనీస వేతనాలు పెంచకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కార్మిక వర్గ ఐక్యత అవసరం రామగుండం నియోజకవర్గంలోని మున్సిపల్, ఆర్టీసీ, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సీఎల్, సింగరేణి, సిమెంట్ ఫ్యాక్టరీలు, పవర్ ప్రాజెక్టులు, మెడికల్, అంగన్వాడీ, ఆశ, ఏఎన్ఎం, మధ్యాహ్న భోజన కార్మికులు, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు ం అందరూ కార్మిక హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.12,000 ఆర్థిక సహాయం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరితో పాటు అన్ని రంగాల కార్మికులకు భద్రత, ఉపాధి హక్కులు కల్పించే వరకు ఏఐటీయూసీ పోరాటం కొనసాగిస్తుందని వారు స్పష్టం చేశారు. వారం రోజుల వేడుకలు ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజులపాటు బస్తీలలో, పని ప్రదేశాలలో సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించారు. ఎర్ర జెండాలతో ఎరుపుమయం చేస్తూ, సీనియర్ నాయకులను శాలువాలతో సన్మానించి పండుగ వాతావరణంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరపాలని ఏఐటీయూసీ రామగుండం నగర కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.

## ఏఐటియుసి కృషికి ఫలితం అండర్గ్రౌండ్ అన్ఫిట్ మైనర్స్ కు సర్ఫేస్ జాబ్స్!


**సింగరేణి యాజమాన్యం ఆదేశాలు జారీ నవంబర్ 30లోపు దరఖాస్తులు**
**కోరిమి రాజ్కుమార్ వెల్లడి**



**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** సింగరేణి కంపెనీలో అనారోగ్యం కారణంగా మెడికల్ అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్మెన్లకు సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని సింగరేణి యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం ఏఐటియుసి (ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) కృషి వల్ల సాధ్యమైందని ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్కుమార్ తెలిపారు. మార్చి 2018%-%జూలై 2025 మధ్య మెడికల్ బోర్డు అన్ఫిట్లకు అవకాశం మార్చి 2018 నుండి జూలై 2025 వరకు కార్పొరేట్ మెడికల్ బోర్డులో అన్ఫిట్గా తేలిన ఉద్యోగులకు, సర్ఫేస్లో జనరల్ మజ్దూర్ లేదా జనరల్ అసిస్టెంట్ పోస్టుల్లో సూటబుల్ జాబ్లు ఇవ్వాలని నిర్ణయించారు. ఇందుకోసం నవంబర్ 30లోపు దరఖాస్తులు చేసుకోవచ్చని యాజమాన్యం ప్రకటించింది. ఏఐటియుసి పోరాట ఫలితం రాజ్కుమార్ మాట్లాడుతూ... గతంలో ఏఐటియుసి హయాంలో అనారోగ్యంతో అన్ఫిట్ అయిన ఉద్యోగులకు సర్ఫేస్లో ఉద్యోగాలు ఇచ్చేవారు. కానీ 2018లో ఆ విధానం నిలిపివేయడంతో అనేక మంది మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్మెన్లు మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అప్పటి గుర్తింపు సంఘం టిబిజికెఎస్ యాజమాన్యం కార్మిక వ్యతిరేక ధోరణి కారణంగానే ఇది జరిగిందని, అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ఏఐటియుసి 2023 గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి ఈ సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిందని, ఆ హామీని నిలబెట్టుకునే క్రమంలో యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి డైరెక్టర్ (పర్సనల్) స్థాయి సమావేశం (నవంబర్ 28, 2024) మరియు సిఎండి స్థాయి సమావేశం (మార్చి 7, 2025)లో ఒప్పందం అమలుకు కృషి చేశామని రాజ్కుమార్ తెలిపారు. ఈ క్రమంలో యాజమాన్యం కమిటీ ఏర్పాటు చేసి నివేదిక ఇచ్చిందని, ఆ నివేదిక ఆధారంగా గురువారం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని చెప్పారు. ఇది ఏఐటియుసి సాధించిన మరో విజయం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు మేము కట్టుబడి ఉన్నాం, అని రాజ్కుమార్ తెలిపారు. ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలపై కృషి కొనసాగుతుంది కొన్ని సంఘాలు ఏఐటియుసిని విమర్శిస్తూ కార్మికులను తప్పుదారి పట్టిస్తున్నాయి. కానీ మేము సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి కొనసాగిస్తాం,అని ఆయన స్పష్టం చేశారు.

## తడిసిన వడ్లను ఎటువంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలి





**మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**అక్షర రేఖ పెద్దపల్లి, అక్టోబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** కొనుగోలు ఆలస్యమై వర్షాల వలన తడిసిన, మొలకలు వచ్చిన మరియు రంగు మారిన వడ్లను ఎటువంటి కోతలు లేకుండా ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈరోజు ఆయన సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో వర్షాల వలన తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులు గత పది రోజులుగా ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నప్పటికీ కొనుగోలు ప్రారంభం కాలేదని, ఈలోపు అకాల వర్షాల కారణంగా ధాన్యం పూర్తిగా ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితి హృదయ విదారకంగా ఉంది. పండించిన పంటను అమ్మకానికి తీసుకువచ్చి వర్షాల వలన అది నాశనం అవ్వడం రైతులపై మరొక భారం. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కూడా ఎటువంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలి, అని మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే గత యాసంగి, ప్రస్తుత వానాకాలంలో సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ను వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ అకాల వర్షాల ప్రభావంతో రైతులు పత్తి, వరి, కూరగాయల వంటి అన్ని పంటల్లో భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ఎటువంటి షరతులు లేకుండా అన్ని పంటలను కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. పత్తి పంట విషయంలో తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది క్వింటాల ఉత్పత్తి కూడా రాని పరిస్థితి ఉందని తెలిపారు. వెంటనే సహాయ చర్యలు తీసుకోవాలి, అని ఆయన బిఆర్ఎస్ తరఫున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు జూపల్లి సందీప్రావు, మహిపాల్రెడ్డి, మాజీ ఎంపీపీ పాల రామారావు, బోయిని రాజమల్లు, సూర శ్యామ్, తిప్పరపు దయాకర్, క్యాదసి చంద్రమౌళి, తాళ్లపెల్లి మనోజ్ గౌడ్, గొడుగుల సతీష్, శీలం శంకర్, కొయ్యడ అరుణ్, శ్రవణ్, రాజు, సంపత్, కర్రె కుమార్, గరిగంటి కుమార్, సర్వర్, గొట్టం మహేష్, కాంపెల్లి రాజు, సరేష్, అసంపెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన శ్రీ సిద్దేశ్వర శివాలయం

**శివాలయ పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**




**అక్షర రేఖ శ్రీరాంపూర్/పెద్దపల్లి, అక్టోబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్ మండలం శ్రీరాంపూర్ గ్రామంలోని శ్రీ భవానీ సహిత సిద్దేశ్వర శివాలయం బుధవారం కురిసిన భారీ వర్షాల కారణంగా పూర్తిగా నీటిలో మునిగిపోయింది. మల్లయ్య కుంట చెరువులోని నీరు శివాలయ ఆవరణంలోకి, పరిసర ఇళ్లలోకి, రహదారులపైకి చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భక్తులు పూజల కోసం ఆలయానికి చేరడంలో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, అర్చకుడు సహా ప్రజలు పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా, నాయకులు మారినా మా సమస్య మాత్రం మారలేదు, కనీసం అధికారులు కూడా పట్టించుకోవడం లేదు అని వారు వాపోయారు. గ్రామస్థుల ప్రకారం, అతి స్వల్ప వర్షానికే మల్లయ్య కుంట నిండిపోతుంది, నీరు శివాలయానికి, పరిసర ఇళ్లకు చేరిపోవడం సహజంగా మారింది. ఈ సమస్య గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ, ఎవరూ దానిపై చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆరోపించారు. మల్లయ్య కుంట నుండి నీలకంఠ చెరువుకు కలిపే ప్రధాన కాలువ పూర్తిగా పిచ్చి మొక్కలతో మూసుకుపోవడం, చెరువు చుట్టూ మట్టితో నింపివేయడం వల్ల నీటి ప్రవాహం ఆగిపోవడం కారణంగా ఈ పరిస్థితి తలెత్తిందని వారు తెలిపారు. కాలువ శుభ్రపరిచే పని, రహదారి మరమ్మతులు చేయకపోతే ఈ సమస్య శాశ్వతం కాదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి” అని గ్రామస్థులు కోరుతున్నారు. శివాలయం వీధి ప్రధాన రహదారి కావడంతో ప్రజలు, వాహనదారులు, భక్తులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# కుల మతాలకు అతీతంగా శివాలయంలో అన్నప్రసాద వితరణ

అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో
ముస్లిం సోదరి అన్న ప్రసాద వితర
అభినందించిన సేవా సమితి సభ్యులు

**జమ్మికుంట, అక్టోబర్ 30, అక్షర రేఖ :** మతాలు వేరయినా దేవుడు ఒక్కడే.. పూజించే విధానం వేరైనా ప్రార్థన ఒక్కటే.. ఎవరు తిన్నా ఆ అన్నమే... ఎవరు తాగినా ఆ నీళ్లే.. మంచి మనసు ఉండాలి కానీ.. స్వీకరించే మనస్సులు చాలా ఉన్నాయని నిరూపించిన ఘటన జమ్మికుంటలో చోటు చేసుకుంది. జమ్మికుంట పట్టణంలోని బొమ్మలగుడి శివాలయంలో ముస్లిం కుటుంబానికి చెందిన మహమ్మద్ భాను-ఉస్మాన్ ల కూతురు అస్మా 23 జన్మదినం సందర్భంగా అన్నపూర్ణ సేవ సమతి ఆధ్వర్యంలో నిర్వహించే అన్న ప్రసాద వితరణ 200 మందికి చేశారు. ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ, తమ కూతురు అస్మా జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం 10 మందికి అన్నదానం చేసేదని, అస్మా ప్రస్తుతం ఉన్నత చదువుల కోసం లండన్ లో చదువుతోందని. ఆమె కోరిక మేరకు పేదలకు అన్నదానం చేస్తున్నట్లు



తెలిపారు. దేవుడు అందరికీ వివిధ రూపాల్లో దర్శనం ఇస్తారని.. హిందూ ముస్లింలు అనే బేధం మనం ధరించే వేషానికే దుస్తులకు తప్ప.. మనసుకు కాదని.. అందరం ఒక్కటే.. అందరి దేవుడు ఒక్కడేనని.. శివుడు, అల్లా అయిన మనం చేసే పూజని బట్టి సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. కుల మతాలకు అతీతంగా పేద ప్రజలకు భోజనం ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటిన ముస్లిం కుటుంబంను హాజరైన భక్తులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ చేసిన భాను కుటుంబాన్ని అన్నపూర్ణ సేవా సమితి భక్తులు,



సభ్యులు భాను ని శాలువతో సత్కరించి, కులమతాలకు అతీతంగా అన్న ప్రసాద వితరణ చేసినందుకు అభినందించారు. అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం చిదురాల నిశాంత్ పుట్టినరోజు సందర్భంగా కృష్ణమూర్తి, రాధిక, కొమురవెల్లి, వేదాన్ష్ పుట్టినరోజు సందర్భంగా స్వాతి-మురళీకృష్ణ, మహమ్మద్ అస్మా పుట్టినరోజు సందర్భంగా భాను - ఉస్మాన్ అన్న ప్రసాద వితరణ చేసినట్లు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తెలిపారు.

## చెత్త సేకరణ మరియు వేర్పాటుకు అధునాతన పరికరాలు, పారిశు ద్యంతోనే ఆరోగ్య మెదక్ సాధించగలం

: మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 30(అక్షర రేఖా న్యూస్):** మెదక్ అభివృద్ధి మరియు ఆరోగ్యం పారిశుధ్యం పైనే ముడిపడి ఉందని మెదక్ ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్ అభిప్రాయపడ్డారు.పారిశుధ్యం విషయంలో గతంలో కాంట్రాక్టు పద్ధతి అవలంబించే వారని, ఇప్పుడు చెత్త సేకరణ మరియు వేర్పాటు కోసం ఆధునిక యంత్రాలు ఉపయోగించనుందని, ఇందుకుగాను ప్రభుత్వం 1,68,87,000/బి ఒక్కకోటి అరవై ఎనిమిది లక్షల ఎనభై ఏడు వేల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు.మెదక్ అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదని,పారిశుధ్యం మరియు చెత్త సేకరణ, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ లో అధునాతన పద్ధతులు అవలంబిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. రేయి పగలు వాననక, ఎండనక కష్టపడి పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు సైతం ఈ ప్రక్రియ సహాయపడుతుందని , ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు శ్రమించి పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ లో నవీన్ యాదవ్ సతీమణి వర్షా యాదవ్,వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల
నాగేశ్వరరావు ఉప ఎన్నికల ప్రచారం..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 30** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని 126 బూత్ లో ఉప ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సతీమణి వర్షా యాదవ్,వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడారు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ..కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరిస్తూ..ప్రతి ఒక్కరూ నవీన్ యాదవ్ చేతి గుర్తు పైన ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు..జూబ్లీహిల్స్ అభివృద్ధికి భాగస్వాములు కావాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిరెడ్డి నాగార్జున రెడ్డి,వెంగళరావు నగర్ డివిజన్ ప్రెసిడెంట్ చిలకల వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు సోమ పటేల్,మనోజ్, వినయ్ చిలకల రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ తాగునీటి సమస్యను త్వరితగతిన పునరుద్ధరించాలి

:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 30(అక్షర రేఖా న్యూస్):** హవేలీ గన్పూర్ మండలం జక్కన్నపేట్ గ్రామంలోని మిషన్ భగీరథ పంప్ హౌస్ ను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు ముందుగా జక్కన్నపేట ఇంటర్మీడియట్ పంప్ స్టేషన్లో పనిచేయని మోటార్లను పరిశీలించారు వెంటనే మరమ్మత్తులు చేసి సాధ్యమైనంత త్వరగా మిషన్ భగీరథ నీళ్లు 35 గ్రామాలకు పంపించాలని అప్పటి వరకు తాత్కాలికంగా లోకల్ సోర్సెస్ ద్వారా అన్ని గ్రామాలలో మంచినీళ్లు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు పెద్దిరెడ్డి పేట నుండి జక్కన్నపేట ఇంటర్మీడియట్ పంప్ హౌస్ కి నీరు సరఫరా అవుతుందని, అక్కడినుండి 35 గ్రామాలకు నీటి సరఫరా జరుగుతుందని, 75 హెచ్పి మోటార్స్ రెండు కాలిపోవడం వల్ల గత వారం రోజుల నుండి నీటి సరఫరా నిలిచిపోయిందని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామాల్లో ఉన్న నీటి వనరుల నుండి సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన మోటార్లు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను



పునరుద్ధరించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. మోటార్ల మరమ్మత్తులకు సమయం పడుతున్న సందర్భంలో తాత్కాలిక మోటార్లు తెప్పించి బిగించి రేపు మధ్యాహ్నం వరకు నీరు సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భవిష్యత్తులో జిల్లాలో మిషన్ భగీరథ త్రాగునీరు ప్రజలకు సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్టాండ్ బై మోటార్లు ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ నికిత, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డీజిల్ దొంగతనం చేస్తున్న దొంగలను శంకరంపేట్ పోలీసులు చాకచక్యంగా చేదన...

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 30(అక్షర రేఖా న్యూస్):** బుధవారం రోజు మధ్యాహ్నం అందాజా 12 గంటల సమయంలో శంకరంపేట్ ఎస్సై మరియు సిబ్బంది వాహన తనిఖీలు చేస్తుండగా చీలపల్లి బ్రిడ్జి వద్ద ఒక బలెనో కార్ నెంబరు 3047 గల కారును ఆపి తనిఖీ చేయగా అందులో 30 లీటర్ల ఖాళీ డబ్బాలు 6 ఉన్నాయి కార్లో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు వారి పేర్లు 1) సబవత్ రాహుల్ వనపర్తి జిల్లా రెండో వ్యక్తి పేరు కురుమ గణేష్ కామారెడ్డి జిల్లా లింగంపేట్ మూడో వ్యక్తి తోకల నాగరాజు మహబూబ్నగర్ జిల్లా అడ్డకల్ మండల్ అని తెలిపినారు కారులో డబ్బాల గురించి విచారించగా వాళ్లు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో వారిని కారుతో సహా కు తీసుకొచ్చి విచారించగా వారు తెలిపినది ఏమనగా వారందరూ హైదరాబాదులో కూకట్పల్లి ఏరియాలో నివాసం ఉంటున్నారని తెలిపి ఆటో డ్రైవింగ్ చేస్తూ మరియు కూలి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపి వాటి వల్ల వచ్చే డబ్బులు వారికి జల్సాలకు సరిపోవడం లేదని ఈజీగా డబ్బు సంపాదించడం కొరకు ఏదైనా దొంగతనం చేద్దామని ముగ్గురు కలిసి నిర్ణయించుకొని వారికి తెలిసిన బోరబండ కు చెందిన అన్వర్ అనే వ్యక్తి పరిచయంతో డీజిల్ దొంగతనం చేయడం ప్రారంభించినారు వీరు రోడ్డు పక్కన పార్క్ చేసిన లారీలలో డీజిల్ దొంగ దొంగలించి అన్వర్ అనే వ్యక్తికి బోరబండలో అమ్మి ఆ డబ్బులతో జల్సాలు చేయడం ప్రారంభించారు అదేవిధంగా తేదీ 22 10 2025 రోజు



నిజాంపేటలో? 08 3047 నెంబరు గల బలెనో కారు అద్దెకు తీసుకొని ఔటర్ రింగ్ రోడ్ ఏరియాలో మరియు జోగిపేటలో డీజిల్ లారీల నుండి దొంగిలించి అన్వర్ కు అమ్మడం జరిగింది తర్వాత 25 తేదీ రోజు నడిరాత్రి అదే కారు తీసుకొని శంకరంపేట వచ్చి శంకరంపేట చర్చి కాంపౌండ్ లోని జుగాల్పూర్ నారా గౌడ్ యొక్క టిప్పర్ల నుండి 6 డబ్బాలలో 150 లీటర్ల డీజిల్ మరియు వారి యొక్క గోదాం తాళం పగలగొట్టి లోపల ఉన్న ఒక పాత బ్యాటరీ మరియు లారీ జాక్ దొంగిలించి డీజిల్ను బోరబండలోని అన్వర్ కు అమ్మినాము అని బ్యాటరీ మరియు జాక్ తమ వద్ద ఉన్నాయని తెలిపినారు ఈ ముగ్గురు డీజిల్ దొంగలను ?అరెస్ట్ చేసి మ్యాజిస్ట్రేట్ హాజరుపరిచి రిమాండ్ కు తరలించడం జరుగుతుంది. నాలుగో నిందితుడు అన్వర్ పరారీలో ఉన్నాడు.

## జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో " చిల్డ్రన్ పార్క్ ", జిమ్ ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం

అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా
రక్తదాన శిబిరం... 72 యూనిట్ల రక్తం సేకరణ

**జమ్మికుంట, అక్టోబర్ 30, అక్షర రేఖ :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం గురువారం జమ్మికుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్, స్టేషన్ సిబ్బంది కోసం జిమ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, చిన్నారుల మానసిక ఉల్లాసం, పోలీసు సిబ్బంది శారీరక దృఢత్వం కోసం ఈ సౌకర్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఏసిపి మాధవి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని హుజురాబాద్ డివిజన్‌లో ఏసిపి మాధవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సీపీ గౌష్ ఆలం అభినందించారు. ఈ శిబిరంలో సిబ్బంది, ప్రజల సహకారంతో మొత్తం 72 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు సీపీ తెలిపారు. సేకరించిన రక్తాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్‌కు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఆయన హర్షం వ్యక్తం



చేశారు. అనంతరం సీపీ గౌష్ ఆలం పోలీస్ స్టేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితులు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రక్తదాన శిబిరం విజయవంతం చేసినందుకు, అలాగే పోలీస్ స్టేషన్ ఆవరణలో చిల్డ్రన్ పార్క్, జిమ్ ఏర్పాటుకు విశేష కృషి చేసినందుకు ఏసిపి మాధవిని, జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణతో పాటు వారి సిబ్బందిని సీపీ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

## నీట మునిగిన శ్రీ సిద్దేశ్వర శివాలయం

శివాలయ పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం



**అక్షర రేఖ (శ్రీరాంపూర్/పెద్దపల్లి, అక్టోబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్ మండలం శ్రీరాంపూర్ గ్రామంలోని శ్రీ భవానీ సహిత సిద్దేశ్వర శివాలయం బుధవారం కురిసిన భారీ వర్షాల కారణంగా పూర్తిగా నీటిలో మునిగిపోయింది. మల్లయ్య కుంట చెరువులోని నీరు శివాలయ ఆవరణంలోకి, పరిసర ఇళ్లలోకి, రహదారులపైకి చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భక్తులు పూజల కోసం ఆలయానికి చేరడంలో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, అర్చకుడు సహా ప్రజలు పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా, నాయకులు మారినా మా సమస్య మాత్రం మారలేదు, కనీసం అధికారులు కూడా పట్టించుకోవడం లేదు అని వారు వాపోయారు. గ్రామస్థుల ప్రకారం, అతి స్వల్ప వర్షానికే మల్లయ్య కుంట నిండిపోతుంది, నీరు శివాలయానికి, పరిసర ఇళ్లకు చేరిపోవడం సహజంగా మారింది. ఈ సమస్య గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ, ఎవరూ దానిపై చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆరోపించారు. మల్లయ్య కుంట నుండి నీలకంఠ చెరువుకు కలిపే ప్రధాన కాలువ పూర్తిగా పిచ్చి మొక్కలతో మూసుకుపోవడం, చెరువు చుట్టూ మట్టితో నింపివేయడం వల్ల నీటి ప్రవాహం ఆగిపోవడం కారణంగా ఈ పరిస్థితి తలెత్తిందని వారు తెలిపారు. కాలువ శుభ్రపరిచే పని, రహదారి మరమ్మతులు చేయకపోతే ఈ సమస్య శాశ్వతం కాదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి" అని గ్రామస్థులు కోరుతున్నారు. శివాలయం వీధి ప్రధాన రహదారి కావడంతో ప్రజలు, వాహనదారులు, భక్తులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## రైతుల కష్టాల్లో అండగా ఉంటాం

తడిసిన పంటలను పరిశీలించిన మనాలి రాజ్ ఠాకూర్



**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, ఆయన సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ గురువారం అంతర్గం మండలంలోని మద్దిరాల గ్రామంలో పర్యటించారు. నిన్న కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిపోయిన వడ్ల పంటలను పరిశీలించి, నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, రైతుల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ రాజ్ ఠాకూర్ అండగా ఉంటారని ఆమె హామీ ఇచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తగిన సహాయం అందించేందుకు తాము కృషి చేస్తామని మనాలి రాజ్ ఠాకూర్ తెలిపారు.

## -నష్టం అంచనా వేసి పరిహారం అందించాలి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 30** మొంథా తుఫాన్ కారణంగా జిల్లా వ్యాప్తంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని సిపిఐ ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటన విడుదల చేశారు. మొంథా తుఫాన్ కారణంగా వరి పంటకు జిల్లా వ్యాప్తంగా భారీ నష్టం వాటిల్లిందని రైతులు పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్ నిండా ముంచిందని - సురేష్ తెలిపారు. నదులు, ఏర్ల పరివాహక ప్రాంతాల్లో భారీ నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో మిర్చి ఇతర ఉద్యానవన పంటలకు కూడా నష్టం జరిగిందని నష్టం అంచనాను రూపొందించి తక్షణం పరిహారం ఇవ్వాలన్నారు. పెట్టుబడి జరిగిన పంట నష్టం -ఆధారంగా పరిహారాన్ని నిర్ణయించాలన్నారు. మున్నేరు వరద కారణంగా ఖమ్మం నగరంలో పలు కాలనీలు జలమయమయ్యాయని మున్నేరు బాధిత ప్రజలకు కూడా అంచనాల తర్వాత పరిహారం అందించాలన్నారు.

## ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక సేవలో ముందుండాలి




**జమ్మికుంట, అక్టోబర్ 30, అక్షర రేఖ :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఉద్యోగ విరమణ పొందిన తర్వాత సామాజిక సేవలో ముందుండాలని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ వరుణ అన్నారు. జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్ వైజర్ గా తమ విధులు నిర్వర్తించిన బంద్రపల్లి కుసుమకుమారి పదవి విరమణ సందర్భంగా గురువారం జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వరుణ, వైద్య సిబ్బంది పాల్గొని పదవి విరమణ పొందిన కుసుమ కుమారిని ఘనంగా సన్మానించారు. 35 సంవత్సరాలు వైద్య ఆరోగ్య శాఖలో వివిధ జిల్లాలలోని ఆరోగ్య కేంద్రాలలో ఆమె అందించిన వైద్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సదానందం, మోహన్ రెడ్డి, ఏఎన్ఎంలు రజిత, మంజుల, ఆశా వర్కర్లు, కుటుంబ సభ్యులు తాళ్లపల్లి భాస్కర్, తాళ్లపల్లి క్రాంతిరత్నా, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ నష్టానికి పరిహారం అందేలా ప్రభుత్వం కృషి..

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,
చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
పంట నష్టం అంచనాల తయారీకి ఆదేశాలు జారీ
మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో
పర్యటించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ -30** మొంథా తుఫాన్ కారణంగా పేద ప్రజలు కోల్పోయిన ఇండ్లు, పశువులు, పంట, ఇతర నష్ట పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, గురువారం తుఫాన్ ప్రభావిత ప్రాంతాలైన కాల్వ ఒడ్డు బ్రిడ్జ్, నయాబజార్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, వెంకటేశ్వర నగర్, బొక్కలగడ్డ లలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వాతావరణ శాఖ మొంథా తుఫాన్ పై సమాచారం అందించిన వెంటనే జిల్లా కలెక్టర్, యంత్రాంగంను అప్రమత్తం చేసి ముందస్తు చర్యలో భాగంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను రిలీఫ్ క్యాంపులకు తరలించడం జరిగిందని అన్నారు. రిలీఫ్ క్యాంపులో ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన భోజన సౌకర్యాలు కల్పించామని అన్నారు. రాత్రి నిద్ర పోకుండా ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదను ప్రతి అరగంటకు ఒకసారి మానిటర్ చేస్తూ జిల్లా యంత్రాంగం పని చేసిందని మంత్రి ప్రశంసించారు. మున్నేరు నది 26 అడుగుల ఎత్తులో ప్రవహించిందని, నెమ్మదిగా నీటి ప్రవాహం తగ్గుతుందని మంత్రి అన్నారు. మున్నేరు నది పరివాహక ప్రాంతంలో ప్రాణ నష్టం జరగకుండా ప్రజలను కాపాడిన కలెక్టర్, పోలీసులకు, మున్సిపల్ కమీషనర్, ఇతర యంత్రాంగానికి మంత్రి అభినందనలు తెలియజేశారు. మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంట నష్టం అంచనాలను తయారు చేయాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని మంత్రి తెలిపారు. జరిగిన పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పక్కా రిపోర్టు అధికారులు తయారు చేస్తారని మంత్రి తెలిపారు. తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయిన నష్టపోయిన ఎకరానికి 10 వేల రూపాయల పరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 11 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలుకు చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. ప్రస్తుత సీజన్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ పనులు పూర్తి చేస్తే భవిష్యత్తులో



ఖమ్మం నగరానికి ఎటువంటి ప్రమాదం ఉండదని మంత్రి తెలిపారు. రిటైనింగ్ వాల్ పూర్తి చేయడంలో ప్రజలు సహకారం అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి దంసలాపురం వరద ప్రభావిత ప్రాంతంలో పర్యటించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 30 అక్షర రేఖ న్యూస్** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోని అల్లీపూర్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ శ్రీలత వీరి వెంట , ట్రెని డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, డి సి ఎస్ ఓ, జితందర్ రెడ్డి , డియం జితెంధర్ డిటిసిఎస్, ఉమాపతి, జగిత్యాల తహసిల్దార్ వరంధన్, జగిత్యాల రూరల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిట్యాల భూమయ్య, రాయికల్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవదాస్, ఫుడ్ ఇన్స్ పెక్టర్ రాజేందర్ రావు, జి పి ఓ, మహేష్ చైర్మన్ అత్తినేని శంకర్, డైరెక్టర్ రత్నాకర్ రావు, సీఈఓ రాకేష్, రాజేష్ మరియు రైతులు పాల్గొన్నారు

## అకాల వర్షంతో అపార నష్టం చేతికొచ్చిన పంట కళ్ళ ముందేలినేలపాలు ..

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని వేడుకలు ..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ అక్టోబర్ 30** మొంథా భారీ తుఫాన్ కారణంగా బుధవారం తెల్లవారుజామున నుండి కురుస్తున్న ఎడతెరిపి లేకుండా వానలకు ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ మండలంలో రైతులు కుదేలవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి తుఫాను కారణంగా నీటిపాలు కావడంతో కన్నీరు మున్నీరుగా తమ విలపిస్తున్నారు. ముఖ్యంగా పత్తి పంట చేతికి రావడంతో కురుస్తున్న వర్షాలకు మొలక ఎత్తే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చే సమయానికి వర్షం కారణంగా నేత మరణంతో రైతుల కోసం అంత ఇంత కాదని చెప్పాలి తుఫాన్ చాలా వేగంగా వహించి మండల రైతులను పెద్ద మొత్తంలో ఊబిలోకి నెట్టింది భారీ వర్షాల కారణంగా జనం జీవితాలను దెబ్బతీస్తూ పల్లె ప్రాంతాల్లో విస్తృతంగా పంట పొలాలను నాశనం చేసింది వరి పత్తి మిరప పంటలు తుఫాన్ తో పాటు గాలి వర్షం ముప్పుతో కిందపడిపోవడం వలన రైతులకు భారీగా హార్దిక నష్టం కలిగింది. ఈ సందర్భంగా రైతులు మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని తల్లాడకు చెందిన రైతులు మాట్లాడుతూ.. భారీ తుఫాన్ కారణంగా పంట నష్టపోయామని రైతులు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని మండల వ్యాప్తంగా ఉన్న రైతులు ముక్త కంఠంతో కోరుతున్నారు. చేతికొచ్చిన పంట నేలపాలు కావడంతో వ్యవసాయ సాగుకు వేలాది రూపాయలు అప్పు తెచ్చి సాగు చేశామని వడ్డీ మందం కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన పంట వివరాలను నమోదు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# నిబంధనల ప్రకారం లేఔట్ అనుమతులు జారీ..

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో నిర్వహించిన
లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్- 3** ఖమ్మం నగరంలో లేఔట్ అనుమతుల జారీ అంశంలో నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన లేఔట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి పాల్గొన్నారు. పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న దరఖాస్తుల ప్రాంతాలను సాంకేతికతను వినియోగిస్తూ జిల్లా కలెక్టర్ గతంలో అక్కడ ఏమైనా నీటి వనరులు ఉన్నాయా వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ లేఔట్ అనుమతులను నిబంధనల ప్రకారం జారీ చేయాలని అన్నారు. చివరి నిమిషంలో నాలా కన్వర్జేషన్ సంబంధించి ఫీజు చెల్లింపులు చేసి సమావేశానికి తీసుకుని వచ్చిన ప్రతిపాదనలు మరోసారి పరిశీలించి పూర్తి స్థాయిలో అన్ని నిబంధనలు పాటిస్తున్నారో లేదో గమనించాలని కలెక్టర్ అన్నారు. లేఔట్ లో అప్రోచ్ రోడ్డు,



అంతర్గత రోడ్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ లో స్ట్రీట్ లైట్స్, సీవరేజి వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ త్రాగునీటి సరఫరా విద్యుత్ సరఫరా తప్పనిసరిగా ఉండాలని అన్నారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతులలోని నిబంధనలు అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారా లేదా రెగ్యులర్ పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, మునిసిపల్, ఇరిగేషన్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నార

## గాంధీభవన్ మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 30** హైదరాబాద్ బిడ్డ, దేశానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చి, మన కీర్తి పతకాలను ప్రపంచమంతా చాటిచెప్పిన గొప్ప క్రికెట్ క్రీడాకారుడు అజారుద్దీన్ అజారుద్దీన్ క్యాబినెట్ లోకి తీసుకోవద్దని బీజేపీ వాళ్ళు ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాశారు. దేశ ఔన్నత్యాన్ని రెపరెపలాడించిన గొప్ప వ్యక్తికి మంత్రి పదవి ఇస్తుంటే అడ్డుపడుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని బీజేపీ ప్రయత్నం చేస్తుంది. అజారుద్దీన్ పైన బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నాయి.బీజేపీ, బీఆర్ఎస్ తెర వెనుక వున్న చీకటి బంధం గురించి ఇప్పటికే కల్వకుంట్ల కవిత స్పష్టం చేసింది. ముస్లిం మైనారిటీ వర్గాలకు మేలు జరగొద్దనే..బీజేపీ కుట్రలు బీజేపీకి మేలు జరుగుతుంటే ఒకలాగా.. అవతలి వారికి నష్టం చేయాలంటే ఒకలాగా ఆలోచన చేస్తున్నారు,దేశ ప్రజలంతా దీన్ని గమనిస్తున్నారు. అజారుద్దీన్ క్యాబినెట్ లోకి తీసుకుంటే ఎవరైనా స్వాగతించాల్సింది పోయి, అజారుద్దీన్ క్యాబినెట్ లోకి తీసుకోవద్దని బీజేపీ లేఖ రాయడం దురదృష్టకరం, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం.కేవలం మైనార్టీ అన్న ద్వేషంతోనే బీజేపీ అజారుద్దీన్ ప్రమాణస్వీకారాన్ని అడ్డుకుంటుంది. బీఆర్ఎస్ ను గెలిపించడంలో భాగంగానే బీజేపీ నేతలు లేఖ మేలు చేసే కుట్రే.గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సహకారంతోనే బీజేపీ రాష్ట్రంలో 8 ఎంపీ సీట్లు గెలిచింది. జూబ్లీహిల్స్ లో బీజేపీకి గెలిచే అవకాశం లేదని, బీఆర్ఎస్ కు లాభం చేయడం కోసం చాలా లేట్ గా బలహీన అభ్యర్థిని బీజేపీ ప్రకటించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మైనార్టీలు ఎవరూ బీజేపీ కి ఓటు వేయరు..బీఆర్ఎస్ కు మేలు చేయడం




కోసమే అజారుద్దీన్ ను మంత్రి కాకుండా బీజేపీ, బీఆర్ఎస్ లు కలిసి కుట్రలు చేస్తున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల కుట్రలను మైనార్టీలు అర్థం చేసుకోవాలి. ఎవరెన్ని కుట్రలు చేసినా సమాజంలోని అన్ని వర్గాలకు భాగస్వామ్యం కల్పించడం కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మొత్తం క్యాబినెట్ 48 గంటల ముందస్తు అలర్ట్ ఇవ్వడంతో ప్రభుత్వ యంత్రాంగం వేగంగా స్పందించింది, ఫలితంగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం గణనీయంగా తగ్గింది. ముందస్తు ప్రయత్నాలు చేసినా ప్రకృతి విపత్తు వల్ల కొన్ని నష్టాలు జరుగుతాయి. మొంథా తుఫాను నష్టంపై ప్రజా ప్రభుత్వం అత్యంత మానవీయ కోణంలో ఆలోచన చేస్తుంది. పంట,ఆస్తి నష్టాలు అంచనా వేసి ప్రజలకు,రైతులకు నష్టపరిహారం అందిస్తాం.

# రైతులకు టార్పాలిన్లు కచ్చితంగా అందజేయాలి!

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల :** అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కచ్చితంగా టార్పాలిన్లు అందజేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంఛార్జి కలెక్టర్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలు, వడ్ల తేమ శాతం పరిశీలించి, రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో రైతులు వరి కోతలు మరో రెండు రోజులు వాయిదా వేసుకోవాలని కోరారు. వర్షాలు పూర్తిగా తగ్గిన తర్వాత ధాన్యం ఆరబెట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లర్లు అన్ లోడ్ చేసుకునేలా చూడాలని, సన్నరకం వడ్లను కూడా తీసుకునేలా అన్ని చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. రైతులు ఆందోళన చెందవద్దని కోరారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు వెంటనే మంజూరు చేస్తాను:



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 30(అక్షర రేఖా న్యూస్):** గురువారం స్కూల్ తాండ గ్రామపంచాయతీలో గౌరవనీయులు మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు గారు పర్యటించడం జరిగింది నేనావత్ పుల్యా గారి ఇల్లు కాలిపోవడంతో ఇంటిని పరిశీలించి ఇందిరమ్మ ఇల్లు వెంటనే మంజూరు చేస్తానని మాట ఇవ్వడం జరిగింది యాక్సిడెంట్ అయిన మాలోత్ పీరియ గారిని పరామర్శించి అన్ని విధాలుగా ఆదుకుంటానని మాట ఇవ్వడం జరిగింది అనారోగ్యంతో బాధపడుతున్న మూడావత్ కిషన్ గారిని పరామర్శించి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది .మూడావత్ సుభాష్ గారి పుట్టినరోజు సందర్భంగా కేక్ కోయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, స్కూల్ తాండ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

:మాజీ ఎంపీపీ కొత్తపల్లి కిష్టయ్య,జెడ్పీటీసీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి...



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 30(అక్షర రేఖా న్యూస్)**బీ గురువారం మక్త భూపతిపూర్ గ్రామంలోని ఐకెపి సెంటర్ ను సందర్శించి సెంటర్లో తడిసిన ధాన్యమును పరిశీలించి రైతులకు మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది అకాల వర్షానికి తడిసిన ప్రతి ధాన్యపు గింజను, మొలకెత్తిన ధాన్యంను, మ్యాచర్ చూడకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను,ఇట్టి సమస్య పై ప్రభుత్వం త్వరగా స్పందించి రైతులను ఆదుకోవాలని కోరుచున్నాను.... ప్రభుత్వం స్పందించని పక్షంలో రైతుల కోసం ఉద్యమం చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బండారు సిద్దయ్య బండారు బాలేష్ కార్యకర్తలు కొత్తపల్లి రాజు, తోట్ల విట్టల్, కుర్తివాడ విట్టల్ ,బండారి మల్లేష్, కొత్తపల్లి భాస్కర్, మక్త భూపతిపూర్ కి చెందిన రైతులు ఆకుల బాలయ్య, పరికి పెద్ద ఆంజనేయులు, చిన్న ఆంజనేయులు పరికి సిద్దు, పరికి మంజుల, పరికి లక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 30 అక్షర రేఖ న్యూస్** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోని అల్లీపూర్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ శ్రీలత వీరి వెంట , ట్రెని డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, డి సి ఎస్ ఓ, జితందర్ రెడ్డి , డియం జితెంధర్ డిటిసిఎస్, ఉమాపతి, జగిత్యాల తహసిల్దార్ వరంధన్, జగిత్యాల రూరల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిట్యాల భూమయ్య, రాయికల్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవదాస్, ఫుడ్ ఇన్స్ పెక్టర్ రాజేందర్ రావు, జి పి ఓ, మహేష్ చైర్మన్ అత్తినేని శంకర్, డైరెక్టర్ రత్నాకర్ రావు, సీఈఓ రాకేష్, రాజేష్ మరియు రైతులు పాల్గొన్నారు

## తుఫానుతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన..

ఏడిఏ తుమ్మలపల్లి కరుణ శ్రీ
మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజుఖాన్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ వైరా అక్టోబర్ 30** శుక్రవారం వైరా వ్యవసాయ సహాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణ శ్రీ గురువారం మొంత తుఫాన్ కారణం గా పడిన వర్షానికి దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజు ఖాన్ తో కలిసి పరిశీలించారు. వైరా మండల పరిధిలోని సిరిపురం (కి. జి ), దాచాపురం, ముసలిమడుగు, స్నానాల లక్ష్మీపురం గ్రామాలలో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు . ప్రాథమిక నష్టాన్ని అంచనా వేసి పై అధికారులకి పంపుతామని తెలియజేసారు. వరి మడులలో ఉన్నటువంటి నీటిని తీసివేసి తగు జాగ్రత్త లను తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు వ్యవసాయ విస్తరణ అధికారులు సపవత్ సైదులు, మెద రాజేష్, వెంపటి కీర్తి, పరిటాల వెంకట నర్సయ్య, రైతులు పొట్లపల్లి నాగేశ్వరావు. మాట్టూరి నాగేశ్వరావు, కిరణ్, ముక్కర చెన్న రెడ్డి, సత్యనారాయణ తదితర రైతులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు క'న్నీరు'

-మొదటిపేజీ తరువాయి

జనజీవనం స్తంభించింది. ఇళ్లలోకి వరద నీరు చేరి నిత్యావసరాలు, విలువైన వస్తువులన్నీ తడిసిపోవటంతో ప్రజలు ఆకలిదప్పులతో అలమటించే పరిస్థితి ఏర్పడింది. ముంపు బాధితులను డీఆర్ఎఫ్, ఎస్‌జీఆర్ఎఫ్, పీజీ ఎఫ్‌టీ బృందాలు పడవల సహాయంతో పునరావాస కేంద్రాలకు తరలించాయి. ఇళ్ల పైకప్పులపై తలదాచుకున్న వారికి డ్రోన్ల ద్వారా ఆహారం అందించారు. గురువారం సాయంత్రానికి వరదనీరు తగ్గినా బురద ఉండడంతో దుర్వాసనతో ప్రజలకు తిప్పలు తప్పలేదు. ఎస్ఆర్ నగర్‌లోని ఓ ఇంట్లోకి వరద నీరు చేరడంతో అనారోగ్యానికి గురై మంచంలో ఉన్న వ్యక్తి నీటిలో పడి చనిపోయాడు.

ప్రముఖుల పర్యటన: వరంగల్‌లోని ఎన్ఎన్ నగర్, బీఆర్ నగర్‌లో మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ సత్యశారద గురువారం పర్యటించి వరద బాధితులను పరామర్శించారు. రామన్నపేటలో మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ అలంకార్ జంక్షన్‌లో వరదనీటి ప్రవాహ తీరును కలెక్టర్ స్నేహ శబరీష్‌తో కలిసి గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ పరిశీలించారు. నయీంనగర్ బ్రిడ్జి, జవహర్ కాలనీ, దేవరాజ్ కాలనీ, వడ్డెపల్లి శ్యామల గార్డెన్ ప్రాంతాల్లో బల్దియా కమిషనర్ పర్యటించారు. ఎంపీ కడియం కావ్య లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు భరోసానిచ్చారు.

ఒక్కసారిగా తన్నుకొచ్చిన వరద: ఐనవోలు మండలం కొండపర్తి చెరువు కట్టకు గండిపడంతో ఆ నీళ్లంతా కొత్తపల్లి, భట్టుపల్లి చెరువు నుంచి నేరుగా బొందివాగు నాలా ద్వారా హంటర్ రోడ్డు పరిసరాలను ముంచెత్తింది. బంధం చెరువు, బెస్తం చెరువు, ఉర్సు రంగసముద్రం చెరువుల మత్తళ్లు పొంగి నగరాన్ని ముంచెత్తాయి. కొన్నిచోట్ల రోడ్లపైకి వచ్చిన నీళ్లలో యువకులు వలలు వేసి చేపలు పట్టారు.

**ఆక్రమణలే సమస్యకు కారణం..**

వరంగల్ నగరం ఏటా వర్షాకాలంలో ముంపునకు గురవుతోంది. ముఖ్యంగా బెస్తం చెరువు, ఉర్సు రంగ సముద్రం, బంధం చెరువు, వడ్డేపల్లి చెరువు, గోపాల్‌పూర్ చెరువు, చిన్నవడ్డేపల్లి చెరువు, బొందివాగు నాలా, కట్టమల్లన్న నుంచి చిన్నవడ్డెపల్లికి వచ్చే నాలా, అగర్తాలా నాలా, సాకారాశి కుంట నాలా తదితర నీటి వనరులు అక్రమణకు గురికావడంవల్లే ఈ పరిస్థితి వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. సరైన మురుగు నీటి నిర్వహణ వ్యవస్థ లేకపోవడం కూడా ముంపునకు కారణమవుతోంది.

రూ.100 కోట్లతో నయీంనగర్ నాలాను పటిష్టం చేయటంతో కొన్ని కాలనీలు వరద ముంపు నుంచి తప్పించుకున్నాయి. 2020 సెప్టెంబర్‌లో భారీ తుపాన్‌కు వరంగల్ నగరంలో వరద ముంచెత్తి ఏడుగురు వ్యక్తులు కొట్టుకుపోయారు. 171 కాలనీలు వారం రోజులపాటు జలదిగ్బంధంలో ఉన్నాయి. ఐదేళ్ల తరువాత మోంథా తుపాను వరంగల్‌ను అతలాకుతలం చేసింది. నగరంలోని 141 కాలనీలు వరద గుప్పిట్లో చిక్కుకున్నాయి.

**నేడు సీఎం రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే...**

నీట మునిగిన వరంగల్ మహానగరం సహా ఉమ్మడి జిల్లాలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. అకాల వర్షం, వరదలపై ఉమ్మడి వరంగల్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సీఎం గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ లో పర్యటిస్తానని తెలిపారు.

**భయం గుప్పిట్లోనే పరీవాహకం**

మోంథా తుపాన్ ప్రభావంతో మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఖమ్మం జిల్లా కేంద్రంలోని కాల్వ ఒడ్డు వద్ద మున్నేటి వరద ప్రవాహం గురువారం సాయంత్రం 5 గంటలకు 25.80 అడుగుల మేర నమోదైంది. బుధవారం మధ్యాహ్నం నుంచి వర్షం లేకున్నా మున్నేరుకు వరద పెరుగుతుండడంతో పరీవాహక ప్రజలు ఆందోళనకు గురయ్యారు.

వరద ఉధృతి దృష్ట్యా బుధవారం సాయంత్రం నుంచే కొందరిని పునరావాస కేంద్రాలకు తరలించారు. గురువారం వెంకటేశ్వరనగర్, పద్మావతినగర్, మోతీనగర్, పెద్దమ్మతల్లి గుడి వెనుక రోడ్డు, ధంసలాపురం కాలనీల్లోకి వరద నీరు చేరింది. ఖమ్మం నయాబజార్ కళాశాలకు 100 కుటుంబాలు, ధంసలాపురం పాఠశాలకు 30 కుటుంబాలను తరలించారు. ఖమ్మం%–%బోనకల్ రహదారిపై నీరు చేరి రాకపోకలు నిలిచిపోయాయి.

**ఐదుగురు మృతి.. పలువురు గల్లంతు**

మోంథా తుపాన్ ప్రభావంతో వాగులు, వంకలు ఉప్పొంగటంతో ముగ్గురు వ్యక్తులు మరణించారు. పలువురు గల్లంతయ్యారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అప్పని నాగేంద్రం (58) బుధవారం సాయంత్రం హనుమకొండలో విధులు ముగించుకుని ఇంటికి వస్తుండగా గ్రామానికి వెళ్లే కల్వర్టు వద్ద వరదనీటిలో పడి చనిపోయాడు. వరంగల్ నగరంలోని ఎస్ఆర్ నగర్‌కు చెందిన అడపా కృష్ణమూర్తి అనే వృద్ధుడు వరదనీటిలో పడి మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గాజులగట్టులో కోల రామక్క (80) ఇంట్లో పడుకోగా వర్షానికి గోడ కూలి చనిపోయింది. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం గట్టుకిందిపల్లెకు చెందిన పులి అనిల్ (30) ఖిలావరంగల్ సమీపం చింతల్ ప్రాంతంలో ప్రధాన రహదారిపై బైక్‌పై వెళ్తుండగా వరద ఉధృతికి కొట్టుకుపోయాడు. హైదరాబాద్ నుంచి బైక్‌పై వస్తున్న ఓ ప్రేమజంట జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలో వరదలో చిక్కుకుంది.

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటకు చెందిన శ్రావ్య (19), రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నకర్తమేడేపల్లికి చెందిన బరిగెల శివకుమార్ కలిసి బైక్‌పై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వరద ఉధృతికి శివకుమార్ బైక్‌తో సహా కొట్టుకుపోతుండగా శ్రావ్య అతన్ని కాపాడేందుకు ప్రయత్నించి వరదలో పడిపోయింది. శివకుమార్ చెట్టుకొమ్మల సహాయంతో ప్రాణం కాపాడుకోగా, గల్లంతైన శ్రావ్య కోసం పోలీసులు గాలిస్తున్నారు.

భీమదేవరపల్లి మండలానికి చెందిన ప్రణయ్ (28), కల్పన (24) దంపతులు బుధవారం బైక్‌పై సిద్దిపేట జిల్లా అక్కన్నపేటకు వెళ్తుండగా మోత్కులపల్లి వాగులో కొట్టుకుపోయారు. వారి కోసం రెస్క్యూ సిబ్బంది గాలిస్తున్నారు. ప్రస్తుతం కల్పన గర్భవతిగా ఉన్నట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జిల్లా కలెక్టర్ హైమావతికి ఫోన్ చేసి ఆరా తీశారు. దంపతుల బాధిత కుటుంబాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఓదార్చారు.

మహబూబాబాద్ మండలం రెడ్యాలకు చెందిన పులిగుజ్జు సంపత్ (30) జంపన్నవాగు (చిన్నవాగు) కల్వర్టుపై వరదలో గల్లంతయ్యాడు. గురువారం గాలింపు చేపట్టగా వాగుకు కొంతదూరంలో సంపత్ మృతదేహం లభ్యమైంది. అదేవిధంగా హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం కొండపర్తిలో తన ఇంటిలో పడుకున్న గద్దల సూరమ్మ (58)పై గురువారం తెల్లవారుజామున గోడ కూలి పడడంతో చనిపోయింది. హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని మల్లికుదుర్లలోని కోళ్ల ఫారాల్లో వర్షాలతో సుమారు 15 వేల కోళ్లు మృతి చెందాయి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని సూరిపల్లి గ్రామానికి చెందిన బోళ్ల కుమారస్వామికి చెందిన 25 గొర్రెలు మృత్యువాత పడ్డాయి.

నాగర్‌కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలం లత్తీపూర్ గ్రామ శివారులో పొలానికి వెళ్లిన రైతులు బుధవారం దుందుభి వాగు మధ్యలో చిక్కుకుపోయారు. తాడు సహాయంతో పోలీసు సిబ్బంది అవతలి ఒడ్డుకు చేరుకొని గురువారం రైతులకు ఆహారం అందజేశారు. వారు రెండు రోజులు అక్కడే ఉండనున్నారు.

**హైదరాబాద్ - శ్రీశైలం హైవేపై వాహనాల దారిమళ్లింపు**

నల్లగొండ జిల్లాలోని డిండి ప్రాజెక్టు కుడి భాగంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం లత్తీపూర్ గ్రామ శివారులో ఉన్న అలుగు నీటి ప్రవాహం ధాటికి హైద్రాబాద్%–%శ్రీశైలం హైవేపై బ్రిడ్జి వద్ద రోడ్డు బుధవారం అర్ధరాత్రి కొట్టుకుపోయింది. దీంతో అధికారులు రాకపోకలు నిలిపి వేశారు. వాహనాలను నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లి మీదుగా అచ్చంపేట మండలం హాజీపూర్ చౌరస్తా నుంచి శ్రీశైలం, అచ్చంపేటకు పంపిస్తున్నారు. కొట్టుకపోయిన రోడ్డు పునరుద్ధరణ పనులు గురువారం ప్రారంభించారు.

**మరోసారి తెరపైకి 'లైడార్ సర్వే'**

హైదరాబాద్ నగరంలోని జలాశయాలు, చెరువులు, నాలాల అక్రమణదారులపై హైడ్రా ద్వారా ఉక్కుపాదం మోపుతున్న రాష్ట్ర ప్రభుత్వం.. అదే తరహాలో వరంగల్‌లోనూ ఓ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుచేయాలని భావిస్తోంది. హైడ్రా తరహాలో వాడ్రాను తీసుకురావాలని ఇప్పటికే సామాజికవేత్తలు డిమాండ్ చేస్తున్నారు. కాగా, వరంగల్‌లోని చెరువులపై లైట్ డిటెక్షన్ అండ్ రేజింగ్ (లైడార్) సర్వే చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. గతంలోనే ఈ సర్వే చేయాలనుకున్నా అనివార్య కారణాల వల్ల ఆగిపోయింది. తాజాగా మోంథా తుపానుతో నగరం మొత్తం నీట మునగటంతో మళ్లీ లైడార్ సర్వే తెరపైకి వచ్చింది. వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని 75 చెరువులపై నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ) సహకారంతో సర్వే నిర్వహించాలని భావిస్తున్నారు.

# 58 మందిలో 48 మంది బయటి వాళ్లే

## జూబ్లీహిల్స్ పోరులో ఆసక్తికర పరిణామం

సాధారణంగా ఉప ఎన్నికలంటే నలుగురైదుగురు ప్రధాన పార్టీల అభ్యర్థులు, ఐదారుగురు స్వతంత్రులు, చడీచప్పుడు లేని ప్రచారం ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. మొత్తం 211 మంది అభ్యర్థులు 321 నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, తిరస్కరణలు, ఉప సంహరణల అనంతరం 58 మంది ఎన్నిక బరిలో నిలిచారు. అందులో స్థానికులు 10 మంది కాగా మిగతా వారంతా స్థానికేతరులే కావడమనేది చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్?, కాంగ్రెస్, బీజేపీతో పాటు శివసేన సహా ఇతర పార్టీల తరపున 29 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. స్వతంత్రులు 26 మంది పోటీ చేస్తున్నారు.

**తమ గొంతుక వినిపించాలని**

రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ ప్రకటనలు రావటం లేదని నిరుద్యోగ జేఏసీ నేతలు, ఎస్సీ వర్గీకరణతో నష్టపోయామని మాల సంఘాల ప్రతినిధులు, రహదారులు నిర్మించడం కోసం పొలాలను తీసుకుంటున్నారంటూ ఆర్ఆర్ఆర్(రీజనల్? రింగ్? రోడ్డు) నిర్వాసితులు, రైతు సంఘాల నాయకులు, ఫార్మా సిటీ కోసం ప్రభుత్వం తీసుకున్న భూములు వెనక్కి ఇవ్వాలంటూ అక్కడి రైతన్నలు, న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు, పదవీ విరమణ ప్రయోజనాలు త్వరగా అందటం లేదని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు. మైనారిటీల ఓట్ల కోసం ముస్లిం అభ్యర్థులు 8 మంది బరిలో నిలవగా, అందులో ఇద్దరు మహిళలు కావటం విశేషం.

**బీఆర్ఎస్‌కు ప్రతిష్ఠాత్మకం కానున్న ఎన్నిక**

ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్?కు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రతిష్ఠాత్మకం కానుంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాల్లో ఫలితాలు ప్రతికూలంగా



వచ్చినప్పటికీ, హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో మాత్రం ఆ పార్టీకి అనుకూల ఫలితాలు వచ్చాయి. అనారోగ్యంతో మరణించిన మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్ నుంచి వరుసగా మూడుసార్లు 2014, 2018, 2023 ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించారు. మొదట తెలుగుదేశం పార్టీ నుంచి గెలుపొందిన ఆయన, తర్వాత గులాబీ పార్టీలో విలీనమై పోటీ చేసి గెలుపొందారు. హైదరాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షునిగా కూడా గోపీనాథ్ బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన ఆకస్మిక మరణంతో రానున్న ఉప ఎన్నికలో అభ్యర్థిని గెలిపించుకోవడం గులాబీ పార్టీకి అత్యంత కీలకంగా మారిందని చెప్పవచ్చు.

**విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ పక్కా వ్యూహం**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్? పార్టీ విజయం కోసం పక్కా వ్యూహాన్ని అమలు చేస్తోంది. సీఎం, ఉప ముఖ్యమంత్రి మినహా మిగతా మంత్రులందరికీ ప్రచార బాధ్యతలను అప్పగించింది. ఒక్కో డివిజన్‌లో ఇద్దరు మంత్రులు వ్యక్తిగతంగా బాధ్యతలు తీసుకొని ప్రచారం చేయడమే కాకుండా కార్యక్రమాలన్నింటినీ పక్కాగా అమలు చేయాలని ఆ పార్టీ అధినాయకత్వం సూచించింది. వచ్చే నెల 9వ తేదీన ప్రచారం గడువు ముగిసే వరకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలు ఎవరూ హైదరాబాద్ నగరం విడిచి వెళ్లరాదని స్పష్టం చేసింది. అందరూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో విస్తృత ప్రచారంలో పాల్గొనాలని, పెద్ద సంఖ్యలో అనుచరులతో తిరుగుతూ హడావుడి చేయకుండా 10 నుంచి 20 మందితో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించాలని ఇప్పటికే సూచించింది.

మరోవైపు బీజేపీ కూడా తమ అభ్యర్థిని గెలిపించుకునేందుకు విస్తృతంగా ప్రచారం చేస్తోంది. రాష్ట్రంలో బీజేపీ అభ్యర్థి గెలవాల్సిన ఆవశ్యకత గురించి ప్రజలకు వివరిస్తున్నారు.

## తుపాను బాధితులను ఆదుకుంటాం

-మొదటిపేజీ తరువాయి

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. వాతావరణశాఖ హెచ్చరికల దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని, సిబ్బంది సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా కలెక్టర్లు చూడాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా అప్రమత్తంగా ఉండాలని, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్‌ను మళ్లించాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని, వరంగల్‌లో అవసరమైతే హైడ్రా సేవలు వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి కలెక్టర్లు సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలపాలని, ప్రాణ, ఆస్తి, పంట నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

డ్రోన్ల ద్వారా ఆహారం, నీరు అందించాలి : వరంగల్‌లో వరద బాధితులకు సహాయక చర్యలను ముమ్మరం చేయాలన్న సీఎం అవసరమైనన్ని పడవలను వెంటనే వరద ప్రభావిత ప్రాంతాలకు పంపించాలని అని సీఎం రేవంత్?రెడ్డి ఆదేశించారు. ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందిని తక్షణమే వరద ప్రభావిత ప్రాంతాలకు తరలించాలని హెచ్చరించారు. హైడ్రా సిబ్బందిని, సహాయ సామగ్రిని కూడా ఉపయోగించుకోవాలని, ముంపు ప్రాంతాల్లో ఉన్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని, వరదల్లో చిక్కుకున్నవారికి డ్రోన్ల ద్వారా ఆహారం, నీరు అందించాలని సూచించారు.

వరద సహాయక చర్యలకు అన్ని ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాం : వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో పర్యటించనున్నారు. ప్రతికూల వాతావరణం వల్ల ఇవాళ వరంగల్ పర్యటన వాయిదా వేసుకున్నాన్న సీఎం తుపాను ప్రభావిత జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో ఉండాలని, మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేయాలని, ప్రజలను ఆదుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. వరద సహాయక చర్యలకు అన్ని ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని వివరించారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌దే విజయం

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలు నిర్లక్ష్యానికి గురయ్యారని, 20 నెలల కాంగ్రెస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పేదలకు 40 వేల తెల్ల రేషన్ కార్డుల ఇచ్చామని చెప్పారు. దేశచరిత్రలో మొట్టమొదటిసారిగా నిరుపేదలందరికీ నాణ్యమైన సన్నబియ్యం ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. నాడు సంక్షేమ పథకాలను విస్మరించిన బీఆర్ఎస్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారానికి పాల్పడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 12 సంవత్సరాలుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి డ్రామాలు ఆడుతున్నాయని విమర్శించారు. ఉప ఎన్నికలలో బీజేపీకి ఓటు వేస్తే బీఆర్ఎసకీ వేసినట్టేనని అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని, పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ప్రతీ గృహానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని చేస్తుంటే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎందుకు విమర్శిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు.

## తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు

హైదరాబాద్

తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. నేటి మధ్యాహ్నం 12.15 నిమిషాలకు కొత్తమంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందులో భాగంగా రేపు రాజ్ భవన్‌లో కేబినెట్ మంత్రి ప్రమాణ స్వీకారానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. రాజ్ భవన్ దర్బార్ హాల్‌ను ప్రోటోకాల్ అధికారులు పరిశీలించారు. మంత్రి ప్రమాణ స్వీకారానికి సీటింగ్, తదితర అంశాలపై అధికారుల ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి వచ్చే నెల 11న ఉప ఎన్నికలు జరగనుండగా, ఈ నెల 31న మాజీ క్రికెటర్ ముహమ్మద్ అజారుద్దీన్‌తో రాష్ట్రమంత్రిగా ప్రమాణస్వీకార ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వచ్చే డిసెంబర్ ఏడో తేదీతో రెండేళ్లు పూర్తికానుండగా, ఇప్పటి వరకు రాష్ట్ర మంత్రివర్గంలో ముస్లింలకు చోటు కల్పించలేదు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం పరిధిలో గణనీయ సంఖ్యలో ఉన్న ముస్లిం ఓటర్లను ఆకర్షించేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారు. ఈ పరిస్థితిలో అజారుద్దీన్‌ను మంత్రిగా ప్రభుత్వం నియమించనుండటం ఆసక్తికరంగా మారింది.

## మొంథా బాధితులను ఆదుకుంటాం

ఖమ్మం

పంట నష్టపోయిన రైతులతోపాటు మొంథా తుపాను బాధితులందరినీ ఆదుకుంటామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. గత వరదల సమయంలో కేంద్రం ఒక్క రూపాయి కూడా సాయం చేయలేదని, ఇప్పుడూ సహకరించకున్నా.. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల పరిహారం అందిస్తామని తెలిపారు. ఖమ్మంలోని మున్నేరు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం పర్యటించిన తుమ్మల.. వరద ముంపు పరిస్థితిని తెలుసుకున్నారు. ముంపు ప్రాంతాలైన బొక్కలగడ్డ, పద్మావతినగర్ తదితర కాలనీలను పరిశీలించారు. నయాబజార్ పాఠశాలలోని పునరావాస కేంద్రానికెళ్లి వరద బాధితులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా తమ గోడు వెల్లబోసుకున్న బాధితులకు అండగా ఉంటామని.. ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. వరదల ప్రభావాన్ని అంచనా వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం వరంగల్, కరీంనగర్, హనుమకొండ, హుస్నాబాద్, సిద్దిపేట జిల్లాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తామని తుమ్మల వెల్లడించారు.

## నారాయణ విద్యాసంస్థల్లో మాస్టర్ ఆరేటర్ కాంటెస్ట్

హైదరాబాద్




విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనలు అభివృద్ధి చేయడం లక్ష్యంగా తమ విద్యార్థులకు 6వ 'మాస్టర్ ఆరేటర్ కాంటెస్ట్' పోటీలు తెలంగాణలో విజయవంతంగా నిర్వహించామని నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తమ పాఠశాలల్లో 1–9వ తరగతుల విద్యార్థులకు గత జూలైలో ప్రారంభించిన ఈ పోటీలు ఇటీవలే ముగిశాయని, ఇతర రాష్ట్రాల్లో కొనసాగుతున్నాయని విద్యాసంస్థల డైరెక్టర్లు పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 'నేను జంతువులతో మాట్లాడగలిగితే', 'నేను సూపర్ హీరో అయితే', 'ప్రపంచంలో నేను మార్చాలనుకునే ఒక విషయం' వంటి ఆలోచనాత్మక అంశాలపై ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యార్థులు ప్రసంగించారని వారు పేర్కొన్నారు. గుణాత్మక విద్య, లింగ సమానత్వం, ఆరోగ్యం–శ్రేయస్సు, కాలుష్య నియంత్రణ వంటి సామాజిక అంశాలపై 8, 9వ తరగతుల విద్యార్థులు మాట్లాడారని, విజేతలకు బహుమతులు ప్రదానం చేశామని డైరెక్టర్లు తెలిపారు.

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి**

**జగిత్యాల :** విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఎస్.ఐ వెంకట్ రావు, ఏ.ఎస్.ఐ లు బాలాజీ,గజేంధర్,హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్,లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శాలువా,పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎస్పీ మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.అనంతరం పదవి విరమణ పొందిన అధికారులను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటరమణ,రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు , మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# అధికారులకు సెలవులు రద్దు

**హైదరాబాద్ :** తెలంగాణ వ్యాప్తంగా మొంథా తుపాను ప్రభావం గట్టిగానే ఉంది. పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. దీనిపై ప్రభుత్వం స్పందించింది. జోరుగా వర్షాలు పడుతున్న టైంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం సేకరణ జరుగుతున్న టైంలో వర్షాల వల్ల ఇబ్బంది లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఫీల్డ్‌లో ఏం జరుగుతుందో సీఎంవోకు ఎప్పటికప్పుడు సమాచారం అందివ్వాలని చెప్పారు. అలా రిపోర్టు ఇవ్వకపోయిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. తుపాను ప్రభావిత జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. విపత్తు టైంలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రైతులకు సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ధాన్యం సేకరిస్తున్న టైంలో వర్షాలు పడుతున్నందున ఆటంకం లేకుండా చూడాలని సూచించారు. ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి కేంద్రానికి ఒక మండల స్థాయి అధికారి నియమించాలని తెలిపారు. వర్షాలు ఎక్కువగా ఉన్న చోట ధాన్యాన్ని సమీపంలోని పంక్షన్ హాల్‌లోకి తరలించాలని చెప్పారు. ప్రతి ధాన్యం కేంద్రంలో ఏం జరుగుతుందో చెబుతూ ప్రతి రోజూ రిపోర్టు ఇవ్వాలని నిర్దేశించారు. అలా రిపోర్టు ఇవ్వకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు వెంటనే తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రతి జిల్లా యంత్రాంగం ఒక మానిటరింగ్ సెంటర్ ?ర్పాటు చేయాలని చెప్పారు. సమస్య ఎక్కడ ఉందో తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని చెప్పారు. రోడ్లు పరిస్థితి ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ట్రాఫిక్‌నుడైవర్ట్ చేయాలని చెప్పారు. వాగులు వంకలు, చెరువుల పరిస్థితి తెలుసుకొని సమీపంలోని



ప్రజలను అధికారులను అలర్ట్ చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏమన్నారంటే... “16 జిల్లాలపై తుపాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిందిదీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నా అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలి. అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తున్నాం. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలి. రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వేల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలి. ప్రజలు అవసరమైతే తప్ప రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలి. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలి. వరంగల్‌లో తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్నందున అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలి. 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలి. అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి .జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలపాలి. ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదు. వాతావరణ పరిస్థితుల బాగోలేకపోవడంతో ఇవాల్టి వరంగల్ ఆకస్మిక పర్యటన వాయిదా వేసుకున్నా .రేపు వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తా. తుపాను ప్రభావిత జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి. క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి. వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.” అని చెప్పారు. వరంగల్?లో వరద బాధితులకు అందించే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని సీఎం ఆదేశించారు. వెంటనే అవసరమైనన్ని పడవలను అక్కడికి పంపించాలని, వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉన్న ఎస్?డీఆర్?ఎఫ్? సిబ్బందిని తక్షణమే తరలించాలని సీఎస్?, డీజీపీకి సూచించారు. హైడ్రా సిబ్బందిని, హైడ్రా వద్ద ఉన్న వరద సహాయక సామాగ్రిని కూడా అత్యవసరమైన చోట వినియోగించుకునే చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని, ఎక్కడైనా వరదలో ఇండ్ల కప్పులు, బంగ్లాలపై చిక్కుకున్న కుటుంబాలకు డ్రోన్ల ద్వారా తాగునీటితో పాటు?, ఫుడ్ పాకెట్లు సరఫరా చేయాలని తెలిపారు. ఇప్పటికే భారీ వర్షాలు ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రోడ్లన్నీ మునిగిపోయాయి. పంటలు నీట మునిగాయి. కోతకు సిద్ధంగా ఉన్న వరి పూర్తిగా పాడైపోయింది. రాశులుగా పోసిన ధాన్యం వర్షపు నీటికి కొట్టుకుపోయింది. కొన్ని ప్రాంతాల్లో ధాన్యం మొలకెత్తింది. మరికొద్ది రోజులుల చేతికి వస్తుందని అనుకున్న పంట ఇలా నీటిపాలు కావడంపై అన్నదాతలు లబోదిబోమంటున్నారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని వాపోతున్నారు.

# అప్పుల్లో వాటా ఇచ్చారు.. మాకు ఆస్తుల్లో, సంపదలో వాట ఇవ్వరా

**హైదరాబాద్ :** లక్డి కపుల్ లోని అశోక హోటల్ లో 130 బీసీ కుల సంఘాలతో ఎంపీ ఆర్ కృష్ణయ్య సమావేశం నిర్వహించారు...ఈ కార్యక్రమానికి వివిధ బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు. కృష్ణయ్య మాట్లాడుతూ లీగల్ గా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్ల కల్పించాలి..పార్టీ పరంగా ఇస్తే ఒప్పుకునేది లేదు. మాకు బిచ్చం వద్దు. మాకు న్యాయంగా కావాలి..రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు పోరాటం ఆగదు..నవంబర్ రెండో వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా రథయాత్ర నిర్వహిస్తామని ఆర్.కృష్ణయ్య తెలిపారు. గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలు కూడా వచ్చాయి. మొన్న జరిగిన బంధు లో 350 మందిని అక్రమంగా అరెస్ట్ చేశారు. దేశం మన వైపు చూస్తుంది. భారత దేశంలో బీసీ కులాల ఉద్యమం తెలంగాణ నుండి ప్రారంభమైంది. మన ఉద్యమానికి ప్రభుత్వాలు భయబడుతున్నాయి. కేసులు పెట్టడం అన్యాయం. పోరాడుతుంటే



నాయకత్వం అదే వస్తుంది. నేను పార్టీలను, ప్రభుత్వాలను ఎదుర్కోవాలి. బీసీ లకు చట్టపరంగా రిజర్వేషన్లు అమలు అయ్యాకే నాజీవి పోయిద్ది. వేరే రాష్ట్రాలలో బీసీ ఉద్యమం లేదు. వేరే రాష్ట్రాలకు కూడా మన ఉద్యమం తీసుకెళదాం. బిసి బిల్లు పార్లమెంటులో పెట్టి, రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆగదు. కొట్లాడి గురుకులాలు, హాస్టల్లో ఫీజు రీయింబర్స్మెంట్ సాధించుకున్నాం. ఇక సాధించవలసింది రాజ్యాధికారం మాత్రమే. ఉద్యమం పెరిగే కొద్ది పోటీ తత్వం పెరుగుతుంది. మన బిడ్డలు ఎమ్మెల్యేలు అయ్యే స్థాయికి ఉద్యమాన్ని తీసుకెళ్లాలి. ఉస్మానియా యూనివర్సిటీ మరొకసారి వీరవిజృంభన చేయాలి. రాజ్యాధికారం సాధించడమే నా చివరి కోరిక. మాకు 76 ఏండ్లుగా అన్యాయం చేశారు. రెడ్డి జాగృతి వాళ్ళు కేసు వేసి ఆపడం ఎంత వరకు న్యాయం. మా నోటికడా అన్నం ముద్ద లాక్కుంటున్నారు రెడ్డి జాగృతి వాళ్ళు. రిజర్వేషన్ వ్యతిరేకులే ఆటంకం. ఇంకా ఏ ఆటంకాలు లేవు. అప్పుల్లో వాటా ఇచ్చారు.. మాకు ఆస్తుల్లో, సంపదలో వాట ఇవ్వరా. ప్రతి పార్టీలో బీసీ లు ఉన్నారు. బీసీలను అనుగదొక్కుతున్నారని అన్నారు.

## వరద నీళ్లలో బీఆర్ఎస్ నేతలు

**వరంగల్ :** భారీ వర్షాలతో వరంగల్ నగరం నీట మునుగుతుంటే ముఖ్యమంత్రి, మంత్రులు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఊరేగడం సరికాదని బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంత్రుల జల్సాలకు హెలికాప్టర్లు వస్తాయి గానీ, ప్రజలు ఆపదలో ఉంటే రావా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. హనుమకొండలోని జులైవాడ, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, 100 ఫీట్ రోడ్డు తదితర జలమయమైన ప్రాంతాల్లో ఆయన గ్రేటర్ వరంగల్ అధికారులతో కలిసి పర్యటించి, వరద పరిస్థితిని సమీక్షించారు. సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ... “మొంథా తుఫాన్ కారణంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అనేక కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రజల ఇళ్లలోకి నీరు చేరి నిత్యావసరాలు, టీవీలు, బీరువాల వంటి విలువైన వస్తువులు నాశనమయ్యాయి. వృద్ధులు, వికలాంగులు, బాలింతలు రాత్రంతా నీళ్లలోనే గడపాల్సి రావడం దారుణం” అని ఆవేదన వ్యక్తం చేశారు. తుపాన్ తీవ్రతను ముందస్తుగా అంచనా వేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆయన ఆరోపించారు.సమ్మయ్య నగర్‌లో పశువులు, గేదెలు వరద ఉద్ధృతికి కొట్టుకుపోవడం తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఆస్తి నష్టంతో పాటు పశు పక్షాదుల ప్రాణ నష్టం కూడా భారీగా ఉండే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని మండిపడ్డారు. “వరద సమయంలో మంత్రులు జిల్లాలకు ఇన్‌చార్జులుగా ఉండి ప్రజలకు అండగా నిలవాలి. కానీ, జూబ్లీహిల్స్‌లో డివిజన్లకు ఇన్‌చార్జులుగా వ్యవహరించడం విడ్డూరంగా ఉంది” అని ఆయన ఎద్దేవా చేశారు. వెంటనే వరద ముంపు ప్రాంతాల్లో ఆస్తి నష్టాన్ని అంచనా వేసి, బాధితులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని రాకేశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రైతులను ఆదుకుంటాం : మంత్రి పొన్నం

**సిద్దిపేట :** హుస్నాబాద్ నియోజకవర్గంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. కోహెడ మండలం బస్వాపూర్ పోరెడ్డిపల్లిలో వరద ఉధృతికి తెగిపోయిన రోడ్లను పరిశీలించారు. బస్వాపూర్ అక్కెనపల్లి మధ్య వెళ్ళే బ్రిడ్జి వద్ద మోయ తుమ్మెద వాగు, ముంపునకు గురైన వారి పంట, తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ కరీంనగర్,సిద్దిపేట, హనుమకొండ జిల్లాల పరిధిలో



ఉన్న హుస్నాబాద్ పరిధిలో పూర్తిగా నష్టం జరిగింది. రైతాంగం పూర్తిగా నష్టపోయింది. వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతింది..కొట్టుకుపోయింది. రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయి. ఇప్పుడే ముఖ్యమంత్రి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హుస్నాబాద్ లో పర్యటించాలని ముఖ్యమంత్రి ని విజ్ఞప్తి చేశాం. రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇస్తుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని ఆదుకోవాలి..ఇక్కడ పర్యటించాలి. కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని ప్రభుత్వం బాధ్యత గా రైతులను ఆదుకుంటాం. నియోజకవర్గంలో ముగ్గురికి ప్రాణ నష్టం జరిగిందని వెల్లడించారు.

## మెంతా తుఫాన్ కు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి..

సిపిఎం పార్టీ నాయకులు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ తల్లాడ అక్టోబర్ 30** తల్లాడ మండలంలో పలు ప్రాంతా ల్లో మెంత తుఫానుకు నష్టపోయిన పంటలను పరిశీలించిన సిపిఎం తల్లాడ మండల కమిటీ ఈ సందర్భంగా బాదిత రైతులు తమ బాధలను సిపిఎం నాయకులకు తెలియపరిచారు పార్టీ డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి నష్టాలను ఎదుర్కొని కోటి ఆశలతో ఈ సంవత్సరం వ్యవసాయాన్ని సాగుచేసిన రైతాంగానికి ఈ సంవత్సరం అధిక వర్షాలు కారణంగా చీడపేడలు ఎక్కువయ్యాయని అనేక వ్యయ ప్రయాసలకు తట్టుకొని పండించిన పంట చివరి దశలో వచ్చిన మెంతా తుఫానుకు తుడిచిపెట్టుకుపోయింది అని అన్నారు పత్తి ఎకరానికి మూడు నుంచి నాలుగు క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వస్తుంది క్వింటాకు 4,500 నుండి 5000 వరకు కొనుగోలు జరుగుతుందని పత్తి తీయటానికి అయ్యే కూలి ఖర్చు ఫోను క్వింటాకు 3000 రూపాయల లోపు అంటే ఎకరానికి 10 నుంచి 12000 మాత్రమే వస్తుందని పండించడానికి అయ్యే ఖర్చు 60 వేల వరకు వస్తుంది అని కౌలు రైతులకు అదనంగా ఇంకో 25వేల రూపాయల ఖర్చు వస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏ రైతుకు ఇప్పటివరకు అందలేదని ఎకరానికి 50 వేలు చొప్పున నష్టం వాటిల్లిందని వరి రైతులు చివరి దశలో గాలి వర్షానికి పంట మొత్తం కిందపడి పూర్తిగా దెబ్బతిన్నదని ఎకరానికి 40 వేల చొప్పున నష్టం జరిగిందని మిరప రైతులు మూడు సంవత్సరాల నుంచి నష్టాల్లో ఉండి అరకొరగా సాగుచేసిన తుఫాను వల్ల ఎకరానికి రెండు లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని ఇతర కంది పెసర మొక్కజొన్న కూరగాయలు దెబ్బతిన్నాయని రైతులకు కోలుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని తుఫాను వల్ల నష్టపోయిన రైతులను వ్యవసాయ శాఖ ద్వారా అంచనా వేసి వెంటనే నష్టపరహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు కౌలు రైతులను గుర్తించి భరోసా ఇవ్వాలని లేని పక్షంలో ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని వెంటనే వారికి భరోసా కల్పించి ధైర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు వచ్చిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేసి వెంటనే వారి ఖాతాల్లో డబ్బు జమ చేయాలని పత్తి కొనుగోళ్లలో తేమశాతాన్ని సడలించి కొనుగోలు చేపట్టి రైతులను ఆదుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేయాలని అన్నారు రైతులు ధైర్యంగా ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని రైతులకు నాయకులు భరోసా కల్పించారు పత్తికి ఎకరానికి 50,000 వరికి ఎకరానికి 40000 మిరప రైతులకు ఎకరానికి లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు నల్లమోతు మోహన్ రావు కళ్యాణపు కృష్ణయ్య సత్తెనపల్లి నరేష్ కర్లకంత శ్రీనివాసరావు పులి వెంకట నరసయ్య నాయుడు శ్రీనివాసరావు తూము శ్రీనివాసరావు కళ్యాణపు వీరయ్య దారెల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లిహిల్స్ ఉపఎన్నికల ప్రచారములో దూసుకెళ్తున్న వనపర్తి శ్రేణులు.

**వనపర్తి :** మాగంటి.సునీత గెలుపుకోసం శ్రమిస్తున్న శ్రేణులు.నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో రహ్మత్ నగర్ డివిజన్లో 152బూతు నుండి 160బూతు ఇంచార్జీలుగా ఉంటూ స్థానిక నాయకుల సమన్వయం చేస్తూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు. 23నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను గుర్తుచేస్తూ ఆరు గ్యారంటీలు అయిన మహిళలకు 2500,ఆసరా పింఛన్లు 4000,ఆటో కార్మికులకు 15000,కళ్యాణ లక్ష్మీలో తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా విద్యార్థినులకు స్కూటీలు రైతులకు రైతు భరోసా,రుణ మాఫీ,వంటి పథకాలు ఇవ్వకుండా హరిగోస పెడుతున్నారని వివరించారు.

ప్రజలు కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత మంచినీళ్ళు,కరెంట్ రావడం లేదని రోడ్లు అధ్వానంగా తయారు అయినాయని మళ్ళీ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే కె.సి.ఆర్ ని గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని మాగంటి.సునీత గెలుపు ఖాయం అని శ్రేణులు ధీమా వ్యక్తం చేశారు. మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మాజీ మార్కెట్ ఛైర్మెన్ లక్ష్మారెడ్డి,మాజీ జెడ్.పి.టి.సి బోర్ల.భీమయ్య,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,జిల్లా ఎస్.టి.సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం, ధర్మా నాయక్,మండల యువత అధ్యక్షులు చిట్యాల.రాము,పాతపల్లి.గోవిందు,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి,బొల్లారం.నారాయణ,మాజీ సర్పంచ్ రాధాకృష్ణ,లోకేష్,శంకర్ నాయక్,కృష్ణ నాయక్,జయరాములు,గోవిందు నాయక్,గోపి,బాలరాజు తదితరులు పాల్గొంటున్నారు.

## దేశ ఐక్యతకు ప్రతీకగా “రన్ ఫర్ యూనిటీ 2ఐ రన్” కార్యక్రమం

**వనపర్తి :** సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆలోచనలను స్మరించుకుంటూ, దేశ ఐక్యతకు ప్రతీకగా ప్రతి ఒక్కరూ “రన్ ఫర్ యూనిటీ 2ఐ రన్” లో పాల్గొని జాతీయ ఐక్యతకు అంకితభావాన్ని చాటాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్., అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 21 నుండి 31వ తేదీ వరకు వనపర్తి జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించి జాతీయ ఐక్యత దినోత్సవం (అక్టోబర్ 31 బబి ) ను పురస్కరించుకొని సర్దార్ వల్లభయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో “రన్ ఫర్ యూనిటీ 2ఐ రన్” ఉదయం 7:00 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి ఎకో పార్క్ వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో యువత, ప్రజా ప్రతినిధులు సామాజికవేత్తలు, కవులు కళాకారులు, వివిధ రంగాల ప్రముఖులు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చెయ్యాలని జిల్లా ఎస్పీ కోరారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. “దేశ ఏకత, సమైక్యతకు ప్రతీకైన సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఐక్యతకు ప్రతీకగా ‘రన్ ఫర్ యూనిటీ’ లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, కవులు, కళాకారులు, వివిధ రంగాల ప్రముఖులు, ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది మరియు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com